సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ



నవతెలంగాణ-పెద్దవూర

అనారోగ్యంతో బాధపడుతూ వివిధ ఆస్పత్రుల్లో చికిత్స పొందిన పలువురికి ముఖ్యమంత్రి సహా నిధి ద్వారా మంజూరైన చెక్కులను మండలంలోనివివిధ గ్రామాలకు చెందిన లబ్దిదారులకు హాలియా మార్కెట్ తుమ్మల పల్లి చంద్ర శేఖర్ రెడ్డి మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గౌని రాజ రమేష్ యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు యాదవ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోట నాగిరెడ్డి, దండ రంగారెడ్డి, మేకల శ్రీకాంత్, ఇరుమాది వెంకటరెడ్డి,రేపాకుల సాయి కుమార్, జూపల్లి వెంకన్న, జూపల్లి వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ఏవీఎం విద్యార్థిని జిల్లా జట్టుకు ఎంపిక

నవ తెలంగాణ- నకిరేకల్



ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన హ్యాండ్ బాల్ జూనియర్స్ బాలికల విభాగంలో అత్యున్నత ప్రతిభ కనబరిచి జిల్లా జట్టుకు ఏవీఎం విద్యార్థిని ఎస్. లిఖిత ఎంపికయ్యారు. ఈనెల 29 నుండి డిసెంబర్ 1 వరకు నిజామాబాద్ జిల్లాలో జరిగే 53వ జూనియర్ బాలికల తెలంగాణ రాష్ట్ర స్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొంటారని ప్రిన్సిపాల్ కందాల స్వప్నారెడ్డి, అడ్మినిస్ట్రేటర్ కందాల శ్రీకాంత్ రెడ్డి తెలిపారు. జిల్లా జట్టుకు ఎంపికైన విద్యార్థిని విద్యాసంస్థల అధినేత కందాల పాపిరెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ నిమ్మల శంకర్ గౌడ్, జితేందర్ రెడ్డి, పిఆర్ఓ పూర్ణచందన్ రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిత్యం సీపీఐ(ఎం) పోరాటం



మునుగోడు

నవతెలంగాణ-మునుగోడు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం , కార్మికులకు ,రైతులకు , పేద ప్రజల హక్కుల సాధన కోసం పోరాడేది సీపీఐ(ఎం) మాత్రమేనని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బండ శ్రీశైలం , నారి ఐలయ్య అన్నారు . బుధవారం మండల కేంద్రంలోని డిసెంబర్ 2 న మిర్యాలగూడలో నిర్వహించే 21వ సీపీఐ(ఎం) జిల్లా మహాసభ సందర్భంగా నిర్వహించే మహాసభ విస్తృత ప్రచారంలో భాగంగా చౌటుప్పల్, చిట్యాల, చండూర్, నలగొండకు వెళ్లే రహదారుల వెంట పలుచోట్లలో వాల్ రైటింగ్స్ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్రంలోని మోడీ సర్కారు తీరుపై ప్రజలు తిరగబడే రోజులు వచ్చాయని అన్నారు. మోడీ ఆర్థిక విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమించేందుకు కార్మికులు , రైతులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు . రైతుల పెట్టుబడి సహాయంగా అందించే రైతు భరోసా మూడు దపాలుగా అందించకుండా కాలయాపన చేయడంతో రైతులు ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పుల పాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు . తక్షణ ప్రభుత్వం రబి సాగు కు పెట్టుబడి సాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి సాగర్ల మల్లేష్ , మండల కమిటీ సభ్యులు మిర్యాల భరత్ , యాస రాణి శ్రీను తదితరులు ఉన్నారు.

చండూరు : డిసెంబర్ 2న సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా మిర్యాలగూడ జరగబోయే బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. బుధవారం



చండూరు

మండల కేంద్రంలో బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మిర్యాలగూడ లో జరిగే బహిరంగ సభకు నియోజకవర్గంతో పాటు వివిధ మండలాల ప్రజలు, కార్మికులు, కర్షకులు, ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, సిపిఎం మండల కమిటీ సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, సిపిఎం నాయకులుబొమ్మర గోని యాదయ్య, గయ్యని పండు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం గట్టుప్పల్ మండల కేంద్రంలో జిల్లా మహాసభలకు ముద్రించిన పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు కర్నాటి సుధాకర్ ,కర్నాటి వెంకటేశం , టౌన్ కార్యదర్శి పెదగాని నరసింహ , సీనియర్ నాయకులు ఎండి రబ్బాని ,నాయకులు కర్నాటి యాదయ్య ,పసుపుల చెన్నయ్య ,తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : డిసెంబర్ 2న మిర్యాలగూడలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో జిల్లా మహాసభల సందర్భంగా జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల కోరారు. బుధవారం స్థానిక నర్రా రాఘవరెడ్డి భవనంలో జిల్లా మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి నాటినుండి నేటి వరకు అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు వల్ల పారిశ్రామికీకరణ రంగాన్ని, వ్యవసాయ రంగాన్ని దివాలా తీయించిందన్నారు. విద్య, వైద్యం, సామాన్యులకు అందరి ద్రాక్షలా మారిందన్నారు. ఆర్థిక అసమానతలు పెద్ద ఎత్తున పెరిగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. నిరుద్యోగం,



నకిరేకల్

అవినీతి, ధరలు విలయతాండవం చేస్తున్నాయన్నారు. గత ప్రభుత్వాలతో పోరాడి సాధించుకున్న ప్రభుత్వ రంగ సంస్థలను కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అంబానీ, అధాని లాంటి బడా కార్పొరేట్ సంస్థలకు కారు చౌకగా కట్టబెడుతుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటీ కరించి కార్పొరేట్ శక్తులకు ప్రజాసంపదను దోచిపెడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐఎం మండల, పట్టణ కార్యదర్శులు రాచకొండ వెంకట్ గౌడ్, ఒంటెపాక వెంకటేశ్వర్లు, మండల కమిటీ సభ్యులు చెన్నబోయిన నాగమణి, గురిజే స్వరూప, ఒంటెపాక కృష్ణ, సరికొండ శివ, పాల్వాయి నరసింహ, ఆదిమల్ల ప్రవీణ్, పన్నాల శశికళ, వంటపాక జమదగ్ని పాల్గొన్నారు.



నల్లగొండ

క్లాక్‌టవర్ : సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా 21వ మహాసభల సందర్భంగా డిసెంబర్ 2న మిర్యాలగూడ పట్టణంలో నిర్వహించే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం పిలుపునిచ్చారు. బుధవారం సుందరయ్య భవన్‌లో మహాసభల పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 2,3,4 తేదీలలో మిర్యాలగూడ పట్టణంలో సీపీఐ(ఎం) 21వ జిల్లా మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ మహాసభల ప్రారంభం సందర్భంగా డిసెంబర్ 2న భారీ బహిరంగ సభ ఎన్ఎస్పీ గ్రౌండ్లో జరుగుతుందని ఈ సభకు నల్గొండ పట్టణం నుండి వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. 3,4 తేదీలలో ప్రతినిధుల సభలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన పోరాటాలను సమీక్షించుకొని భవిష్యత్తులో కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై చేయాల్సిన పోరాటాలను రూపొందించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా పొలిట్ బ్యూరో సభ్యులు బివి రాఘవులు, రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. నల్గొండ పట్టణం నుండి బహిరంగ సభకు 500 టు వీలర్ బైక్ ర్యాలీ వేలాది మంది పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, తుమ్మల పద్మ జిల్లా సీనియర్ నాయకులు ఊట్కూరి నారాయణరెడ్డి పట్టణ కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, గాదె నరసింహ, పాక లింగయ్య ఊట్కూరి మధుసూదన్ రెడ్డి ,గుండాల నరేష్, మారగోని నగేష్ , ఎగ్బాల్ సాజిద్, మాజీ కౌన్సిలర్ అవుట రవీందర్ పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి : సీపీఐ(ఎం) జిల్లా 21వ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు



కొండమల్లేపల్లి

కంబాలపల్లి ఆనంద్ కోరారు. బుధవారం పీఏ పల్లి మండలంలో ఆ పార్టీ జిల్లా మహాసభల వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాల ప్రజల హక్కుల సాధన కోసం ఎల్లప్పుడు సీపీఐ(ఎం) ముందుండి పోరాడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా నాయకులు పెరిక విజయ్ కుమార్, సిపిఎం మండల కార్యదర్శి కావలి కృష్ణయ్య, మండల కమిటీ సభ్యులు ధర్మపురం దేవయ్య, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

వేములపల్లి : అన్ని వర్గాలు ప్రజలకు అండ ఎర్రజెండా అని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రేమిడాల పరశురాములు, పాల్వాయి రామ్ రెడ్డి, పాదూరి గోవర్ధన అన్నారు. బుధవారం మండలంలోని శెట్టిపాలెం, వేములపల్లి గ్రామాల్లో మిర్యాలగూడలో జరిగే 21వ మహాసభల వాల్పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం, స్వామినాథన్ కమిటీ ద్వారా రైతులకు న్యాయం జరగాలని పోరాటం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు చల్లబట్ల ప్రణీత్ రెడ్డి, వడ్డగాని సైదులు, కోడి రేక్క వెంకన్న, పుట్టల



వేములపల్లి

సైదులు,పెంటమల్ల సుకన్య, ఈట వెంకన్న, కాశీమల్ల సువార్త, పెంటమల్ల మంగమ్మ బూర్గు లక్ష్మి,పెంటమల్ల సౌమిత్ ,అరుణ తదితరులు పాల్గొన్నారు.

నాంపల్లి : డిసెంబర్ 2తేదీ నుండి 4వరకు మిర్యాలగూడ పట్టణంలో జరగనున్న సీపీఐ(ఎం) 21వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలో పోస్టర్‌ను ఆ పార్టీ మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి రైస్ మిల్ హమాలీ కార్మికులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మహాసభకు అత్యధిక సంఖ్యలో కార్మికులు, కర్షకులు, కష్టజీవులు



నాంపల్లి

అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైస్ మిల్ హమాలి సంఘం అధ్యక్షుడు పూల శివ, పూల గోపాలు, పూల వెంకటయ్య, కామిశెట్టి యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో కలెక్టర్ తనిఖీ

- గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యారాలు సంధ్యారాణికి షోకాజు నోటీస్ జారీ



నవతెలంగాణ-మునుగోడు

మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలను కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. వంటగది, వంట సామాను నిల్వగదిని పరిశీలించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండడంతో అసహనాకి గురైంది. వంట గదిలో గ్యాస్ లీక్ అయి దుర్వాసన రావడంతో ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి అని ప్రశ్నించింది. బియ్యంను పరిశీలించి వంటగది పక్కనే ఉన్న మురికి కాల్వను చూసి నీటి నిలువ ఇలా ఉంటే ఎలా అని అన్నారు. మురికి నీరు ఉండకుండా చూసుకోవాలి సూచించారు. జాతీయ క్రీడలకు ఎంపికైన పాఠశాల విద్యార్థులను అభినందించారు. వంటగది అపరిశుభ్రంగా ఉండడంతో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సంధ్యారాణికి షోకాజు నోటీస్ జారీ చేశారు. అంతకుముందు జమస్తాన్‌పల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, నర్సరీ కేంద్రంలో పరిశీలించారు. పులిపలుపుల గ్రామంలో పల్లె ప్రకృతి వనంను ప్రారంభించారు. మండల పరిషత్‌లో సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీని పరిశీలించారు. డాటా ఎంట్రీ చేసే సమయంలో సూపర్వైజర్లు ఎంట్రీ చేసే వారి వద్దనే ఉండాలని అధికారులకు సూచించారు. ఆమె వెంట జిల్లా అధికారులు, తహసీల్దార్ నరేందర్, ఎంపీడీవో విజయ్ భాస్కర్, ఎంపీవో, గ్రామ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

అర్ధరాత్రి తాగి ఆవారాగా తిరిగితే చర్యలు

- అడిషనల్ ఎస్పీ రాములు నాయక్
- ఆపరేషన్ చబుత్రలో పట్టుబడ్డ 84 మందికి కౌన్సిలింగ్..



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

అర్ధరాత్రి తాగి రోడ్లమీద అవారాగా తిరిగితే చర్యలు తప్పవని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ హెచ్చరించారు. మంగళవారం అర్ధరాత్రి నల్గొండ పట్టణంలో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశానుసారం, నల్గొండ డీఎస్పీ కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో రోడ్లపై తాగి అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 84 మందినిఆపరేషన్ చబుత్రలో అదుపులోకి తీసుకొని జిల్లా పోలీసు కార్యాలయంలో. బుధవారం వారి తల్లితండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ మాట్లాడుతూ ఇకనుండి అర్ధరాత్రి అరుగుల మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న , అనుమానస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదని ఇకనుండి రెగ్యులర్గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దీనికి పట్టణవాసులు సహకరించాలని అన్నారు.అనంతరం తాగి వాహనాలు నడపమని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో నల్లగొండ ఎస్ బి. డీఎస్పీ రమేష్,డీఎస్పీ శివ రాం రెడ్డి,సిఐలు రాజశేఖర్ రెడ్డి, డానియల్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్థం

- ఫుడ్ పాయిజన్స్ తో విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం
- ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్



నవతెలంగాణ- దేవరకొండ

రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారయ్యిందని ఎస్ఎఫ్ఐ నల్గొండ జిల్లా అధ్యక్షులు ఆకారపు నరేష్ ఆరోపించారు.బుధవారం ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలో వివిధ కళాశాలలో సభ్యత్వం నమోదు కళాశాలల కమిటీల ఎంపిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో రోజురోజుకు ప్రభుత్వ పాఠశాలల్లో ఫుడ్ పాయిజాన్ కేసులు వెలుగుచూస్తున్న ప్రభుత్వం కనీసం స్పందించడం లేదని,వాంఖిడి ఘటనలో విద్యార్థిని చనిపోయిన ఘటనలపై ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదన్నారు. తక్షణమే రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పై సీఎం రివ్యూ చేసి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాని డిమాండ్ చేశారు. నారయణ పేట మాగనూరు జిల్లా పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనపై సమగ్ర విచారణ జరిపి ,ఘటనకు కారణమైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.రాష్ట్రంలో ఫుడ్ పాయిజన్ తో ఇప్పటికీ నలుగురు విద్యార్థులు మృతి చెందగా, 920 మంది ఫుడ్ పాయిజన్ తో ఆసుపత్రిలో చేరారన్నారు. మరోసారి ఫుడ్ పాయిజన్ తో 20 మంది విద్యార్థులు అస్వస్థతకు గురై ఆస్పత్రికి చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందన్నారు. రాష్ట్రంలో వరుసగా ఫుడ్ పాయిజన్ సంఘటనలు జరుగుతున్న ప్రభుత్వం ఎలాంటి చర్యలు చేపట్టకుండా నిమ్మకు నీరెత్తినట్టుగా వ్యవహరిస్తుందని ఆరోపించారు.హాస్టల్ విద్యార్థులకు నాసిరకం బియ్యం, నిత్యావసర వస్తువులు ఇవ్వకుండా అధికారులు తనిఖీలు చేపట్టాలని, పెరిగిన ధరలను అమలు చేస్తూ నాణ్యమైన పౌష్టికాహారం అందించాలని కోరారు. పెండింగ్లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ డివిజన్ కార్యదర్శి బుడిగ వెంకటేష్, ఈద్ది రాములు,చరణ్,రాజేష్ సన్నీ,అంజి, విక్రమ్ వంశీ నందిని, శిరీష,శైలజ, గాయత్రి, మంజుల పాల్గొన్నారు.

బీసీ యువజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షునిగా కోడ విజయకుమార్

నవతెలంగాణ-నాగర్జున సాగర్



నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ పైలాన్ కాలనీకి చెందిన కోడ విజయకుమార్ ఉమ్మడి నల్లగొండ జిల్లా యువజన ,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులుగా నియమితు లయ్యారు. హైదరాబాద్ బీసీ భవన్‌లో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య, తెలంగాణ బీసీ యువజన విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మద్ది శంకు యాదవ్ చేతుల మీదుగా బుధవారం నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ కార్యక్రమంలో సాయితేజ, రవికుమార్, రఘు, శేషి, శ్రవణ్, నవీన్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్1నుండి 31వరకు ఉచిత మెగా వైద్యశిబిరం

నల్లగొండ : డిసెంబర్ 1 నుండి 31 వరకు పట్టణంలోని దేవరకొండ రోడ్డు శ్రీ సత్యావతి మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ నందు డిసెంబర్ 1 నుండి 31 వరకు మహిళలకు ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తు నట్లు సంతాన సాఫల్యత వైద్య నిపుణులు డా.సంపద సూరేపల్లి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం నందు మహిళలకు గైనకాలజి విభాగంలో ఉచితంగా ఓపీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నిరకాల సర్జరీలు, సంతాన సాఫల్య చికిత్సలపై 50శాతం రాయితీ అన్నిరకాల రక్త పరీక్షలపై 50 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మెగా వైద్య శిబిరాన్ని మహిళలు సద్వినియం చేసుకోవాలని కోరారు.

స్వాములకు అన్న వితరణ

నవతెలంగాణ-దామరచర్ల

మండల కేంద్రంలో మాల ధారణ చేసిన స్వాములకు గురువారం డాక్టర్ సందాల సదానందం ఆధ్వర్యంలో ఘని షాహిద్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.స్థానిక కోదండ రామాలయం లో గురువారం ప్రత్యేక పూజల అనంతరం ఘని షాహిద్ అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఘని చేపట్టిన ఈ కార్యక్రమంలో మత సామరస్యానికి ప్రతీక నిలిచిందని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప, ఆంజనేయ, శివ మాలలు ధరించిన స్వాములు పాల్గొన్నారు.

చందుపట్లలో రాణి రుద్రమదేవి వర్ధంతి



- శిలా శాసనానికి పూజలు

నవతెలంగాణ -నకిరేకల్

మండలంలోని చందుపట్ల గ్రామంలో తెలంగాణ వీరవనిత రాణి రుద్రమదేవి వర్ధంతిని బుధవారం వివేకానంద యువజన మండలి, బీఆర్ఎస్ ఆధ్వర్యంలో వేర్వేరుగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాణి రుద్రమదేవి మరణ వివరాలు తెలిపే శాసనం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. రుద్రమదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రుద్రమదేవి నడియాడిన చందుపట్ల గ్రామాన్ని పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని కోరారు. రుద్రమదేవి చరిత్రను భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రగడపు నవీన్ రావు, మాజీ ఎంపీటీసీ ఇమ్మడపాక లక్ష్మీ వెంకన్న, కార్మిక విభాగం రాష్ట్ర ప్రతినిధులు సిలువేరు ప్రభాకర్ రావు, నాయకులు వనం చంద్ర శేఖర్, గోనే నరసింహారావు, చింతమల్ల శ్రీను, ఆలకుంట్ల యాదగిరి, మాచర్ల సుదర్శన్,వివేకానంద యువజన మండలి సభ్యులు పోతుల వెంకన్న, బెజవాడ లక్ష్మీనారాయణ, కోటగిరి రాధాకృష్ణ, పుట్ట రాకేష్, పుట్ట సాయికుమార్, కొల్లు వివేక్, చౌగోని రాజశేఖర్, బుడిగే మహేష్, భరత్ తదితరులు పాల్గొన్నారు.

సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల, టౌన్ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-చిట్యాల

మండల కేంద్రంలో సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం మండల, టౌన్ కమిటీల ఎన్నుకున్నారు. ఆ సంఘం జిల్లా అధ్యక్షులు పరిటాల రవి గౌడ్ , చిట్యాల గౌడ సంక్షేమ సంఘం అధ్యక్షులు మారగోని రమేష్ గౌడ్ హాజరై ఎన్నిక ప్రక్రియను నిర్వహించారు. గౌరవాధ్యక్షులుగా పుల్లెంల కోటయ్య గౌడ్, అధ్యక్షులుగా పంతంగి వెంకన్న గౌడ్, ఉపాధ్యక్షులుగా గుణగంటి వెంకన్న గౌడ్, వెంగలి నరసింహ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా బొడ్డు శంకర్ గౌడ్, కోశాధికారి అంతటి గణేష్ గౌడ్ లను ఎన్నుకున్నారు. చిట్యాల టౌన్ కమిటీ గౌరవాధ్యక్షులుగా పొన్నం లక్ష్మయ్య గౌడ్, అధ్యక్షులుగా ఉయ్యాల మల్లేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పొట్లపల్లి శ్రీనివాస్ గౌడ్, బత్తుల స్వామి గౌడ్, నాతి శ్రీకాంత్ గౌడ్ , ప్రధాన కార్యదర్శి కొంపెల్లి సైదులు గౌడ్, కోశాధికారి వడ్డేగాని వెంకన్న గౌడ్,సహాయకార్యదర్శిగా పంతంగి శ్రీనివాస్ గౌడ్, సలహాదారులు కళ్లెం నరేందర్ గౌడ్, కార్యవర్గ సభ్యులు గురిజ సైదులు గౌడ్, కొంపల్లి రవి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.



భార్యపై భర్త హత్యాయత్నం

నవతెలంగాణ- దేవరకొండ



కుటుంబ తగాదాలతో భార్యపై భర్త అత్యాయత్నానికి పాల్పడిన ఘటన బుధవారం దేవరకొండ మండలంలో పడమటి పల్లి గ్రామంలో జరిగింది. సీఐ నరసింహులు తెలిపిన వివరాల ప్రకారం.. పడమటపల్లి గ్రామానికి చెందిన కిన్నెర బాలరాజు భార్య కిన్నెర అరుణపై కుటుంబ తగాదాలు మనసులో పెట్టుకొని చికెన్ కట్ చేసే కత్తితో దాడి చేసి మెడ పై నరికాడు. నిందితుడైన బాలరాజు గత కొద్ది రోజులుగా యువతితో వివాహేతర సంబంధం విషయంలో ఇద్దరి మధ్య గొడవలు జరగడంతో భార్యపై హత్యా ప్రయత్నానికి పాల్పడ్డాడు. తీవ్ర గాయాలైన అరుణను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వారికి బాబు, కూతురు ఉన్నారు. బాధితురాలు సోదరుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ పోటీల్లో ప్రతిభ చాటిన మిర్యాలగూడ క్రీడాకారులు

నవతెలంగాణ- మిర్యాలగూడ రూరల్



మెదక్‌లో నిర్వహిస్తున్న 68వ రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో నల్లగొండ జట్టు తరుపున ఆడిన మిర్యాలగూడ క్రీడాకారులు ప్రతిభ చూపారు. తెలంగాణాలోని ఉమ్మడి జిల్లాలు ఈ టోర్నమెంట్‌లో పాల్గొనగా నల్లగొండ జిల్లా జట్టుకు బ్రాంజ్ మెడల్ సాధించింది. ఈ పోటీల్లో మిర్యాలగూడకు చెందిన టి. అక్షిత్‌రెడ్డి, డి.కార్తికేయ, ఎస్.శమంత్‌లు అత్యుత్తమ ప్రదర్శన కనబరిచినట్లు జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ టి. ప్రశాంత్ బుధవారం తెలిపారు. రాష్ట్రస్థాయిలో పతకం సాధించిన క్రీడాకారులను జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ డి.విమల, డీవైఎస్‌వో సీహెచ్. విష్ణువర్ధన్‌లు అభినందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కార్యదర్శి పి.నవీన్, జిల్లా కోచ్ ఎం.రామకృష్ణలు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
గురువారం | నవంబర్ 28, 2024 | www.navatelangana.com

అధిక ధరలకు వస్తువులను విక్రయిస్తే చర్యలు తప్పవు



- జిల్లా తూనీకల కొలతల అధికారి సంజయ్ కుమార్

నవతెలంగాణ-కోదాదరూరల్

వస్తువులను అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవు అని జిల్లా తూనికల కొలతల అధికారి సంజయ్ కుమార్ తెలిపారు. బుధవారం పట్టణ పరిధిలోని 65 నెంబర్ జాతీయ రహదారిపై ఉన్న చెన్నపట్నం ఫిల్టర్ కాఫీ హెూటల్ పై ఓ వ్యక్తి అధిక ధరలకు వస్తువులు విక్రయిస్తున్నారు అనీ కంజ్యూమర్ ఫోరం లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు తనిఖీలు నిర్వహించి మాట్లాడారు. డ్రింక్స్ పై ఐదు రూపాయలు ఎక్కువ వసూలు చేస్తున్నారని తేలడంతో కేసు రిజిస్టర్ చేసినట్లు తెలిపారు. వారి వెంట హెూటల్ నిర్వాహకులు సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా పిల్లుట్ల శ్రీనివాస్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కోదాడటౌన్



కోదాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ జన్మదినం సందర్భంగా కోదాడ బాబూజీ గ్రంథంలయంలో ఉద్యోగాల కోసం పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థిని విద్యార్థులు ఘనంగా శ్రీనివాస్ జన్మదిన వేడుకలు నిర్వహించారు. అనంతరం వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ కట్ చేశారు విద్యార్థులను ఉద్దేశించి పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ పేద విద్యార్థుల కోసం గతంలో ఉచిత భోజన సదుపాయం కల్పించానాని రాబోయే రోజుల్లో కూడా విద్యార్థులకు భోజన సదుపాయం ఏర్పాటు చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో కంచుకోముల శంకర్ నాగరాజు మహేష్ సురేష్ గీత శ్రావణి తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

పొంచిఉన్న ప్రమాదం

- శిథిలావస్థకు చేరి కూలేస్థితిలో ఉన్న బ్రిడ్జి
- సుమారు 75 ఏండ్ల క్రితం డంగుసున్నంతో నిర్మాణం
- పట్టించుకోని అధికారులు, ప్రజా ప్రతినిధులు



నవతెలంగాణ-నూతనకల్

సూర్యాపేట దంతాలపల్లి మరిపెడ బంగ్లా ప్రధాన రహదారిపై మండల పరిధిలోని గుడ్ల సింగారం శివారులో పాలేరు వాగుపై సుమారు 75 సంవత్సరాల క్రితం డంగు సున్నం ఇనప సువ్వలు రాతితో నిర్మించిన బ్రిడ్జి



ప్రస్తుతం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితి దాపురించింది. రెండు నెలల క్రితం కురిసిన భారీ వర్షాలకి తీవ్ర వరదరావడంతో బ్రిడ్జిపై నుండి నీరు వెళ్లి కొంత భాగం కూలిపోయింది. కూలిపోయిన ప్రదేశంలో తాత్కాలిక మరమ్మతులు చేసి వాహనాలు నడిపిస్తున్నారు. ప్రమాద హెచ్చరికల బోర్డులు పెట్టి సుమారు మూడు నెలలు అవుతున్నా.. పునర్నిర్మాణ పనులు చేపట్టకపోవడం శోషణీయం. ప్రధాన రహదారి కావడంతో సూర్యాపేట నుండి వరంగల్ వరకు అనేక సిమెంటు, ఇసుక, మట్టి వంటి భారీ బరువు గల వాహనాలు ప్రయాణించడంతో కూలిపోయే ప్రమాదం ఉందని భయంతో ప్రయాణికులు వనికి పోతున్నారు. ఎన్నో సంవత్సరాల క్రితం కట్టిన ఈ బ్రిడ్జి స్లాపు అడుగుభాగాన పెచ్చులూడి ఇనుప సువ్వలు బయటికి వస్తున్నాయి. శిథిలావస్థలో ఉన్న బ్రిడ్జిని కూల్చి పునర్నిర్మాణం చేపట్టాలని అనేకమంది గత ప్రజా ప్రతినిధుల దృష్టికి తెచ్చినా.. ఫలితం మాత్రం శూన్యమైంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధుల స్పందించి వెంటనే పునర్నిర్మాణం చేయాలని వాహనదారులు, స్థానికులు కోరుతున్నారు.

వెంటనే బ్రిడ్జి పునర్నిర్మాణం చేపట్టాలి: సీపీఐ(ఎం) మండల నాయకులు బత్తుల తిరుమలేష్



ప్రయాణికులకు ఇబ్బంది కలిగిస్తూ ప్రమాదంగా మారిన పాత బ్రిడ్జిని కూల్చి వెంటనే నూతన బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి. దీనిపై ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవతీసుకొని పునర్నిర్మాణపను చేపట్టాలని బత్తుల తిరుమలేష్ డిమాండ్ చేశారు. లేనిపక్షంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు.

రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలి

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్



నవతెలంగాణ కోదాడరూరల్

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం చిమిర్యాల పిఎసిఎస్ పరిధిలోని నల్లబండగూడెం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, కోదాడ పిఎసిఎస్ పరిధిలోని తమ్మరబండ పాలెం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించి మాట్లాడారు. కొనుగోలు కేంద్రంలో గోనే సంచులను, సంచులకు వేసే ట్యాగులను ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టుకొని కేంద్రాలకు తీసుకురావాలని అప్పుడే ఎప్పటికప్పుడు దాన్యం కాంటాలు వేసేందుకు వీలు కలుగుతుందన్నారు. అధికారులకు రైతులు సహకరించి ఎప్పటికప్పుడు కాంటాలు వేయించుకోవాలని సూచించారు. తమ్మర బండ పాలెం గ్రామంలోని నాలుగు దశాబ్దాల నాటి పురాతన దేవాలయమైన వెంకటేశ్వర స్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం పట్టణంలోని సనా కళాశాలలో జరుగుతున్న కుల గణన ఆన్లైన్ సర్వేను ఆయన పరిశీలించి అధికారులతో మాట్లాడారు.తప్పులు లేకుండా కుల గణన ఆన్లైన్ సర్వే చేయాలని సిబ్బందికి సూచించారు. వారి వెంట ఆర్డిఓ సూర్యనారాయణ, మండల వ్యవసాయ అధికారిని రజిని, సీఈవోలు జొన్నలగడ్డ కృష్ణ, వెంకటేశ్వర్లు, పిఎసిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

పశు గర్భకోశ చికిత్సాశిబిరం

నవతెలంగాణ-మఠంపల్లి

పశు గర్భకోశ చికిత్స శిబిరం పశుగణాభివృద్ధి సంస్థ పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మఠంపల్లి మండలంలోని చౌటపల్లి గ్రామంలో బుధవారం రోజు గోపాలమిత్ర పశు వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి డాక్టర్లు సురేంద్ర, రమేష్‌లు మాట్లాడుతూ పశు వైద్య శిబిరంలో పలు రకాల వ్యాధులను గుర్తించి వాటికి సంబంధించిన వైద్యాన్ని అందించినట్లు తెలిపారు. 30 దూడలకు నట్టల నివారణ మందులను తాగించామన్నారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ గోపాల జి ఉపేందర్, జి రామ్మోహన్‌లు పాల్గొన్నారు.

ఘంటసాల రాష్ట్రస్థాయి పాటల పోటీలు



నవతెలంగాణ-సూర్యాపేట

శ్రీ జ్ఞాన సరస్వతి సాంస్కృతిక కళావేదిక ఆధ్వర్యంలో అమర గాయకుడు పద్మశ్రీ గ్రహీత ఘంటసాల 102వ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా బాల భవన్ ప్రాంగణంలో డిసెంబర్ 1న ఉదయం 10 గంటలకు రాష్ట్రస్థాయి పాటల పోటీలు నిర్వహిస్తున్నట్లు వేదిక అధ్యక్షులు జూనియర్ ఘంటసాల బుర్రి వెంకటేశ్వర్లు, సామాజికవేత్త ప్రధాన కార్యదర్శి గుండా రమేష్‌లు తెలిపారు. బుధవారం స్థానిక సుధ బ్యాంకులో రాష్ట్రస్థాయి పాటల పోటీల కరపత్రాన్ని మనం వికాస వేదిక అధ్యక్షులు పెద్దిరెడ్డి గణేష్ ఆవిష్కరించారు. ఈ పోటీలలో గెలుపొందిన విజేతలకు డిసెంబర్ 4వ తేదీన ఘంటసాల 102 వ జయంతి సభా వేదిక కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ నగదు పురస్కారాలను అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

సన్నిధానంలో అన్నదానం

నవతెలంగాణ-కోదాడరూరల్



పట్టణంలోని హుజుర్‌నగర్ రోడ్డులో గాలి రమేష్ నాయుడు బ్రదర్స్ స్థలం సన్నిధానంలో అన్నదాన కార్యక్రమం నిర్వాహకులు గాలి శ్రీనివాస్ నాయుడు ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ. నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ జన్మదినం పురస్కరించుకుని స్వాములకు అన్నదాత గా వ్యవహరించారని తెలిపారు.17వ రోజు 500 మంది స్వాములకు అన్నదానం చెయ్యడం జరిగింది .పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ అన్నదానం మహాధానం అని యువత చెడు మార్గంలో పయనించకుండ భక్తి మార్గంలో పయనిచడం శుభపరిమాణం అని ఆయన అన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు స్వాములు తదితరులు పాల్గొన్నారు.

'బోనస్ అందడంతో రైతుల హర్షం'

నవతెలంగాణ-కోదాడరూరల్

రైతుల అకౌంట్లో బోనస్ అమౌంటు పడడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. అని సీఈవో జొన్నలగడ్డ కృష్ణ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. మండల పరిధిలోని చిమిర్యాల పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ద్వారకుంట ధాన్యం కొనుగోలు కేంద్ర పరిధిలో 13 మంది రైతులకు ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్లకు రూ.500 బోనస్ అమౌంట్ 13 మంది రైతులకు గాను రూ.6,46,800 సంబంధిత రైతుల అకౌంట్లలో జమ కావడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు.

భక్తి భావంతో మానసిక ప్రశాంతత

- మార్కెట్ కమిటీ చైర్మెన్ తీగల గిరిధర్ రెడ్డి

నవతెలంగాణ-నూతనకల్



ప్రజలు భక్తి భావాన్ని పెంపొందించుకొని మానసిక ప్రశాంతతను పొందాలని తుంగతుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ గిరిధర్ రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వాములకు తన సొంత ఖర్చులతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం అభిషేకం పడిపూజ కార్యక్రమాలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మండల అయ్యప్పతో పాటు అన్ని మాలధారణ స్వాముల పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తా.. వ్యక్తికి గాయాలు

నవతెలంగాణ-గరిడేపల్లి



ట్రాక్టర్ బోల్తాపడి వ్యక్తికి గాయాలైన ఘటన మండలంలోని పొనుగోడు గ్రామ శివారులో బుధవారం సాయంత్రం జరిగింది. వివరాల్లోకి వెళితే పెన్‌పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన జూకూరి సైదులు మిర్యాలగూడ రైస్ మిల్లులో వడ్లు దిగుమతి చేసి తిరిగి వస్తుండగా పొనుగోడు పెట్రోల్ బంకు వద్ద గరిడేపల్లి సూర్యాపేట రహదారిపై ట్రాక్టర్ అదుపుతప్పి బోల్తా పడడంతో సైదులు తలకు తీవ్ర గాయాలు కావడంతో. వెంటనే 108 వాహనంలో హుజూర్నగర్ ఏరియా హాస్పటల్‌కు తరలించారు.

సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి



- ఎర్ర బెలూన్లు ఎగరవేసి ప్రచారాన్ని ప్రారంభించిన పార్టీ జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

ఈనెల 29, 30, డిసెంబర్ 1 తేదీలలో జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి పిలుపునిచ్చారు. మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ బుధవారం స్థానిక నల్లాల బావి సెంటర్‌లో ఎర్ర బెలూన్లలను గాలిలోకి వదిలి మహాసభల ప్రచారాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట పురిటి గడ్డ అయినా సూర్యాపేట జిల్లా కేంద్రంలో పార్టీ జిల్లా మూడవ మహాసభలు జరుగుతున్నాయని అన్నారు. నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం నుండి నేటి వరకు జరిగిన అనేక ప్రజా ఉద్యమాలకు కేంద్ర బిందువుగా నిలిచిందన్నారు. అనేక త్యాగాలకు, సామాజిక, వామపక్ష కమ్యూనిస్టు ఉద్యమాలకు నిలయమైన సూర్యాపేటలో జిల్లా మహాసభలు జరుపుకోవడం మహదానందం అన్నారు. జిల్లా మహాసభల సందర్భంగా నవంబర్ 29న కుడ కుడ రోడ్డులోని భాగ్యలక్ష్మి రైస్ మిల్ నుండి సూర్యాపేట పురవీధుల గుండా రెడ్ షర్ట్ వాలంటీర్ల కవాతు మహా ప్రదర్శన నిర్వహించి గాంధీ పార్కులో వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందన్నారు. ఈ బహిరంగ సభకు రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నారని తెలిపారు. ఈ మహాసభల విజయవంతం కోసం జిల్లా ప్రజలు ఆర్థిక,హార్థిక సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, మట్టిపల్లి సైదులు, చెరుకు ఏకలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, జిల్లపల్లి నరసింహారావు, ధనియాకుల శ్రీకాంత్, మేకన బోయిన శేఖర్, చిన్నపంగా నరసయ్య, పార్టీ వన్ టౌన్ కార్యదర్శి వల్లపు దాసు సాయికుమార్, రూరల్ మండల కార్యదర్శి మేరెడ్డి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తిరుమలగిరి: సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు పిలుపునిచ్చారు. బుధవారం తిరుమలగిరి మండలం మామిడాల గ్రామంలో మహసభ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. రైతుల పెట్టుబడి సాయం గా అందించే రైతు భరోసా మూడు దఫాలుగా అందించకుండా కాలయాపన చేయడంతో రైతులు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల వద్ద తెచ్చి అప్పులపాలై అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తక్షణమే ప్రభుత్వం రబీ సాగుకు పెట్టుబడి సహాయాన్ని అందించాలని డిమాండ్ చేశారు. ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తానని చెప్పి రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేయడం చాలా దారుణం అని



అన్నారు. రుణం కోసం ఎదురుచూస్తున్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం వెంటనే రైతు ఖాతాలో రుణమాఫీ డబ్బులను జమ చేయాలని అన్నారు.పంటలను అమ్ముకునేందుకు వచ్చిన రైతులను తేమ శాతం పేరుతో రైతులను ఇబ్బంది పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. వరి పత్తి పంటలను ఎలాంటి షరతులు లేకుండా కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన పంటలను మద్దతు ధరతో కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. కొనుగోలు చేసిన వెంటనే రైతుల ఖాతాలోకి డబ్బులు జమ చేయాలన్నారు.ప్రత్యేక అధికారుల పాలనలో కనీస సౌకర్యాలు అందగా ప్రజలు అవస్థలు పడుతున్నారని అన్నారు.గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించేందుకు ఈ మహాసభలు ఎంతగానో దోహదపడతాయని ఈ మహాసభలకు జిల్లాలోని ప్రజలు రైతులు కార్మికులు అన్ని వర్గాల ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కన్వీనర్ గుమ్మడవెల్లి ఉప్పలయ్య, నాయకులు ఎల్లంకి దామోదర్ రెడ్డి, కళమ్మ తదితరులు పాల్గొన్నారు.

మునగాల: రేపు (ఈనెల 29న) సూర్యాపేటలో నిర్వహించే సీపీఐ(ఎం) జిల్లా



మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దేవరం వెంకటరెడ్డి కోరారు. బుధవారం మునగాల ఎస్సీ కాలనీలో బహిరంగ సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల కు కొమ్ము కాస్తుందని విమర్శించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజాసమస్య విస్మరించాయని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు ప్రజలకిచ్చిన వాగ్దానాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటలను ఐకెపి కేంద్రాల ద్వారా వెంటనే కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యల పరిష్కారం కొరకు ఈనెల 29న గాంధీపార్క్‌లో జరుగు భారీ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు గడ్డం వినోద్, కిన్నెర వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

గరిడేపల్లి: సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి ఎస్‌కే యాకూబ్ పిలుపునిచ్చారు. బుధవారం మండల పరిధిలోని పొనుగోడు గ్రామాలలో మహాసభలకు సంబంధించిన కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. 12 సంవత్సరాల క్రితం సూర్యాపేట పట్టణం సీపీఐ(ఎం) జిల్లా మహాసభలకు ఆతిథ్యం ఇచ్చిందని పేర్కొన్నారు. ఈనెల 29, 30, డిసెంబర్ 1న జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ బహిరంగ సభకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈకార్యక్రమంలో నందిపాటి మట్టయ్య మండవ సైదులు చామకూరి వెంకటప్పయ్య శ్రీనివాస్ జాన్ మమ్మద్ మీరంబి అవరెలు బిక్షం నాగరాజు రాములమ్మ పాల్గొన్నారు.

అర్వపల్లి: నవంబర్ 29, 30, డిసెంబర్ 1 తేదీలలో సూర్యాపేటలో జరుగు సీపీఐ(ఎం) జిల్లా మహాసభలు జయప్రదం చేయాలని, కోరుతూ కోరుతూ జాజిరెడ్డిగూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కార్యదర్శి కొమ్ము విజయకుమార్ మండల కమిటీ సభ్యుడు శిగ వెంకన్న, సీనియర్ నాయకులు చింతల రాములు, చిన్నబోయిన వీరయ్య, శిగ రవి, పగిడిమర్రి శేఖర్, శ్రీను, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

నూతన ఉపాధ్యాయుల వేతన బిల్లులు మంజూరు చేయాలి



- టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఎస్‌టీఓకు వినతి

నవతెలంగాణ-కోదాడరూరల్

2024 డీఎస్సీ ఉపాధ్యాయుల వేతన బిల్లులు పారదర్శకంగా మంజూరు చేయాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్ నాగేశ్వరరావు, పి పాండురంగ చారి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఎస్‌టిఓకు నూతన ఉపాధ్యాయుల బిల్లులు మంజూరు చేయాలని వినతి పత్రం అందజేశారు. వేతన బిల్లులో జాప్యం జరగకుండా చూడాలన్నారు. పెండింగ్ లో ఉన్న ఇతర బిల్లులను మంజూరు చేయాలని కోరారు. నూతన ఉపాధ్యాయుల సమస్యలను టీఎస్ యుటిఎఫ్ పరిష్కరిస్తుందన్నారు. బిల్లు ల మంజూరు లో అవినీతి కి పాల్పడితే ఆందోళన చేస్తామని హెచ్చించారు.ఈ కార్యక్రమంలో మహిళా విభాగం జిల్లా కార్యదర్శి జ్యోతి మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పి మైసయ్య, ఎం శ్రీనివాసరావు, టీ సైదిరెడ్డి, విక్రమ్ రెడ్డి, ఆంజనేయులు, సైదులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



నవతెలంగాణ-కోదాడరూరల్

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా మరొకరికి గాయాలైన ఘటన మండల పరిధిలోని చిమిర్యాల క్రాస్ రోడ్డు జాతీయ రహదారి 65పై బుధవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదు నుండి విజయవాడ వైపు వెళుతున్న కారు టీవీఎస్ ఎక్సెల్ మీద ప్రయాణిస్తు రోడ్డు దాటుతున్న పిల్లుట్ల వెంకటేశ్వర్లు, అతని భార్య జయమ్మలను కారు ఢీకొనగా.. వారు ఇరువురు జాతీయ రహదారిపై పడ్డారు. అదే సమయంలో అటుగా వస్తున్న కారు రోడ్డుపై ఉన్న ఇరువురిని తప్పించబోయి కారును రోడ్డు పక్కకు మరల్చాడు. దీంతో కారు వారికి తగిలి రోడ్డు పక్కన ద్విచక్ర వాహనంపై ఉన్న అనంతగిరి మండలం గొండ్రియాల గ్రామానికి చెందిన తాళ్లూరు శేషగిరిరావు (72) అను అతనిని ఢీకొట్టడంతో అతని తలకు, కాళ్లకు బలమైన గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. టీవీఎస్ ఎక్సెల్ మీద ప్రయాణిస్తున్న పిల్లుట్ల వెంకటేశ్వర్లు, అతని భార్య జయమ్మకు కూడా గాయాలు అయినవి. సమీపంలో సీసీ కెమెరా ఉండడంతో ప్రమాదం జరిగిన తీరు చూస్తే రోడ్డుపై పడి ఉన్న ఇద్దరిని కాపాడబోయి మరో ప్రమాదం జరిగినట్టుగా భావిస్తున్నారు. మృతుడు శేషగిరిరావు అల్లుడైన ఎర్నేని శ్రీమన్నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

బస్ డిపో ఏర్పాటుతో పరిసర ప్రాంతాల అభివృద్ధి

- బస్ డిపో సాధన కమిటీ సభ్యులు కందుకూరి ప్రవీణ్ కుమార్

నవతెలంగాణ-తిరుమలగిరి



తిరుమలగిరి మండల కేంద్రం చౌరస్తాలో బస్ డిపో ఏర్పాటుతోనే తిరుమలగిరి పరిసర ప్రాంత గ్రామాలు అభివృద్ధి చెందుతాయని బస్ డిపో సాధన కమిటీ సభ్యులు కందుకూరి ప్రవీణ్ కుమార్ అన్నారు. బుధవారం బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో సంకల్ప దీక్షను చేపట్టారు. ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ తిరుమలగిరిలో బస్ డిపో నిర్మాణం చేపట్టకపోతే పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తుతాయన్నారు. తెలంగాణ ఉద్యమంలాగా మరో బస్ డిపో నిర్మాణ ఉద్యమించే సమయం దగ్గరలోనే ఉందన్నారు.కొందరు కుట్ర చేసి తిరుమలగిరి పట్టణ మరియు పరిసర ప్రాంత గ్రామాలను అభివృద్ధి జరగకుండా అడ్డుకునేందుకు బస్ డిపో నిర్మాణం చేయకుండా చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నటికైనా,ఎన్ని అడ్డంకులు వచ్చిన బస్ డిపో నిర్మాణం చేపట్టే అంతవరకు పోరాటాలు చేస్తూనే ఉంటామన్నారు. జాతీయ రహదారులు ఉన్న పట్టణాన్ని వదిలేసి వేరే గ్రామానికి బస్ డిపో ఇవ్వడం సరికాదని, నాలుగు జిల్లాలకు సరిహద్దులుగా ఉన్న ఈ పట్టణానికి బస్ డిపో ప్రకటించి పట్టణ అభివృద్ధికి పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బహుజన యుద్ధనౌక డా.. ఏపూరి సోమన్న విచ్చేసి బస్ డిపో సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన సంకల్ప దీక్షకు పూర్తి సంఘీభావం తెలిపి డా.. ప్రవీణ్ కందుకూరికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేశారు.ఈ కార్యక్రమంలో కందుకూరి ప్రవీణ్, కందుకూరి సోమయ్య, కొత్తగట్టు మల్లయ్య, కడెం లింగయ్య, చిర్రబోయిన హనుమంతు, మేడబోయిన యాదగిరి, కందుకూరి రమేష్, గిలకత్తుల రమేష్, కొండ సోమయ్య, పాషా, గాఫ్ఫార్, వేల్పుల లింగయ్య, చిలకల రమేష్, దాసరి ప్రకాష్, సంఘపాక రవి, బుషిపాక ఉదయ్ , పోతరాజు మల్లేష్, పోతరాజు కృష్ణ, పి.డి.యస్.యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలబోయిన కిరణ్, ఉపేందర్, రాజు, సాయి, ప్రశాంత్, రమేష్ తదితరులు పాల్గొన్నారు..

ఈవీఎం ట్యాంపరింగ్ అసాధ్యం

- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) ట్యాంపరింగ్ అసాధ్యమని సుప్రీంకోర్టు వ్యాఖ్యానించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. సుప్రీంకోర్టు భారత ఎన్నికల ప్రక్రియలో మళ్లీ పేపర్ బ్యాలెట్ వ్యవస్థను ప్రవేశపెట్టాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు మంగళవారం తోసిపుచ్చిందని దీనిపై ఎలాంటి అపోహలకు తావు లేదన్నారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల పనితీరుపై (ఈవీఎం) పిటిషనర్ డాక్టర్ కౌల్ చేసిన వాదనల్లో ఎటువంటి వాస్తవాలు లేవని న్యాయస్థానం పేర్కొందన్నారు. న్యాయమూర్తులు విక్రమ్ నాథ్, పీ.బీ. వరాలేల నేతృత్వంలోని ధర్మాసనం ఈ కేసును విచారించిందన్నారు. ఈ తీర్పులో "పొలిటికల్ పార్టీలు ఈవిఎంలపై విజయం సాధించినప్పుడు ఎలాంటి అభ్యంతరాలు లేవని, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవిఎంలు తారుమారైనట్లు ఆరోపణలు వస్తాయన్నట్లు పేర్కొన్నారు. అయితే, రాజకీయ పార్టీలు ఈవిఎంలపై ఎటువంటి అభ్యంతరాలు లేనప్పుడు, పిటిషనర్‌కు మాత్రమే సమస్య ఉందని న్యాయమూర్తి విక్రమ్ నాథ్ వ్యాఖ్యానించినట్లు తెలిపారు. సుప్రీం కోర్టు తుది నిర్ణయంగా పేపర్ బ్యాలెట్ వ్యవస్థను తిరిగి ప్రవేశపెట్టాలని చేసిన అభ్యర్థనను తిరస్కరించిందన్నారు.

దివిస్ లాబరేటరీస్ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి తోడ్పాటు

నవతెలంగాణ-వలిగొండ

దివిస్ లేబరేటరీస్ యాజమాన్యం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి, విద్యార్థులు చదువులకు చేయూతని అందించడం అభినందనీయమని మండల విద్యాధికారి సుంకోజు భాస్కర్ అన్నారు.బుధవారం దివిస్ లేబరేటరీ సౌజన్యంతో మండలంలో ప్రభుత్వ పాఠశాలలకు రూ.24.87లక్షలతో సైన్స్ ల్యాబ్ పరికరాలను 14 జిల్లా పరిషత్ పాఠశాలలకు, మోడల్ స్కూల్ కేజీవీబీ పాఠశాలలకు సైన్స్ ల్యాబ్ పరికరాలను అందిస్తున్న కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో దివిస్ ప్రతినిధులు ఎస్. సాయి కృష్ణ, వి.వంశీకృష్ణ తదితరులు పాల్గొన్నారు



ప్రజాపాలన పథకాల గురించి విస్తృతంగా ప్రచారం

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్



కలెక్టర్,పౌర సంబంధాల అధికారి ఆదేశాల మేరకు తెలంగాణ సాంస్కృతిక సారథికళాకారులు ప్రజాపాలన కళాయాత్ర పేరుతో జిల్లావ్యాప్తంగా మొదటి సంవత్సర అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ రకాల కళారూపాలచే ప్రజలకు బుధవారం అవగాహన కల్పించారు.ఎల్లంబాయి, కొయ్యలగూడెం,డి.నాగారం గ్రామాలలో కళయాత్ర నిర్వహించారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్రంలో సంవత్సర కాలంలో అమలు చేసిన సంక్షేమపథకాల గురించి విస్తృతంగా ప్రచారం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి బ్రహ్మారథం పట్టారు.ఈ కార్యక్రమంలో పల్లెశంకర్ కళాబృందం రాచకొండ రంగన్నపాశం రాములు,బోనాల నరేందర్,మైసూర్ సురేష్,గుండెల లింగస్వామి,యాట సంధ్య,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

విలేజ్ హెల్త్ న్యూట్రిషన్ డే పరిశీలన

- జిల్లా మాతా శిశు సంక్షేమ ఆరోగ్య అధికారి డాక్టర్ యశోధ

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలం అనంతారం గ్రామంలో ఉన్న పల్లె దవాఖానను జిల్లా మాతా శిశుసంక్షేమ ఆరోగ్య అధికారి డా యశోద సందర్శించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి బుధవారం నిర్వహిస్తున్న విలేజ్ హెల్త్ న్యూటిషన్ డేలో ప్రతి పిల్లవాడికి సంపూర్ణ టీకాలు ఇవ్వాలని కోరారు.



ప్రతి గర్భిణీ స్త్రీని సహజ ప్రసవానికి ప్రోత్సహించాలని, ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను వినియోగించుకోవాలని వైద్య సిబ్బంది, ఆశలందరూ ఆదిశగా పని చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన డాక్టర్ మురళీమోహన్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత,శ్రీనివాస్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ వసుధ, ఆశా కార్యకర్తలు శోభ, లింగ లక్ష్మి పాల్గొన్నారు.

బొల్లేపల్లి ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని బొల్లెపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రపరిధిలో ఉన్న చందుపట్ల, వీరవెల్లి గ్రామాలలో జరుగుతున్న విలేజ్ హెల్త్ న్యూటిషన్ డేను జిల్లా వ్యాధి నిరోధక టీకాలు అధికారి డాక్టర్ రామకృష్ణ సందర్శించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ రొటీన్ ఇమ్యూ నైజెషన్ కార్యక్రమంలో భాగంగా జరుగుతున్న సర్వేను పరిశీలించారు. ప్రతి పల్లెదవాఖానలో గర్భిణులు పుట్టిన పిల్లల నుండి ఐదేండ్ల వరకు అందరికీ టీకాలు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ తులసి, హెల్త్‌కేర్ సత్యనారాయణ, హెల్త్‌అసిస్టెంట్లు సునీత, శోభ, పుష్ప, మంగమ్మ, సంధ్య ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



బోగస్ సర్టిఫికెట్స్‌తో ఉద్యోగం కొనసాగిస్తున్న..

పీఓఐసీపై చర్యలు తీసుకోవాలని వినతి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

బాలల పరిరక్షణ విభాగం యాదాద్రి భువనగిరి నందు పనిచేస్తున్న సిబ్బందిలో కొంతమంది బోగస్ సర్టిఫికెట్స్‌తో పీఓఐసీ ఉద్యోగం చేస్తున్నారని,ఈవిషయమై విచారణ జరిపించి చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్‌కు ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.వినతిపత్రం అందజేసిన వారిలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శి వస్తూపుల అభిలాష్, ఉప్పుల శాంతి కుమార్, ఏఐటీయూసీ జిల్లా నాయకులు దాసరి లక్ష్మయ్య, ఏఐవైఫ్ నాయకులు చందు,లోకేష్ ఉన్నారు.

నేడు జిల్లా ప్రజా పరిషత్ సమీక్షా సమావేశం

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లా జిల్లా ప్రజా పరిషత్ సమీక్షా సమావేశం ఈనెల 28న ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ ఆదేశాలతో నిర్వహిస్తున్నట్లు జిల్లా ప్రజా పరిషత్ ముఖ్య కార్యనిర్వాహణ అధికారి ఎస్.శోభారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాగా యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా పరిషత్ 5 జులై 2019 న ఏర్పడి 4 జూలై 2024న ఐదేండ్ల పదవీకాలం పూర్తయిందని, ప్రభుత్వ ఉత్తర్వు నెంబర్ 44 తేదీ జులై 3, 2024 ద్వారా జిల్లా ప్రజా పరిషత్‌కు సంబంధిత కలెక్టర్‌ను ప్రత్యేక అధికారిగా నియమిస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు.జిల్లా ప్రజా పరిషత్ ప్రత్యేక అధికారి, కలెక్టర్ ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించ బడుతుందన్నారు.జిల్లాలోని జిల్లాస్థాయి, మండలస్థాయిఅధికారులు అందరూ సకాలంలో హాజరుకావాలని కోరారు.

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డిని కలిసిన కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-మోత్కూర్

సంస్థాన్‌నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో మునుగోడు ఎమ్మెల్యే, కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని బుధవారం కాంగ్రెస్ మోత్కూరు నాయకులు మర్యాదకపూర్వకంగా కలిశారు.



ఈ సందర్భంగా రాజ గోపాల్‌రెడ్డి ఇటీవల మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్‌గా నియ మితుడైన మహమ్మద్ సమీరొద్దీన్‌ను ఆప్యాయంగా పలకరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు పైళ్ల సోమిరెడ్డి, కాంగ్రెస్ మండలఅధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, మండల నాయకులు జినుకల కనకయ్య, కారుపోతులవెంకన్న, మెంటనగేష్, గడ్డంలక్ష్మయ్య,బీసు శ్రవణ్,కూరేళ్ల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

ఫుట్బాల్ అండర్-14 బాల బాలికల జట్ల ఎంపికలు.

నవతెలంగాణ-భువనగిరి

68 వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ అండర్ -14 బాల బాలికల జట్ల ఎంపికలు 29న శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆలేరు యాదాద్రి భువనగిరి జిల్లాలో నిర్వహించబడునని జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి బెజ్జం బాలకృష్ణ బుధవారం ఒకప్రకటనలో తెలిపారు. ఫుట్బాల్ ఎంపికలో పాల్గొనే బాలబాలికలు అండర్ 14 విభాగంలో 1జనవరి2011తేదీ తర్వాత జన్మించిన బాల బాలికలు బోనఫైడ్, ఆధార్ కార్డ్ తీసుకొని ఈ ఎంపిక పోటీలో పాల్గొనవచ్చన్నారు. వివరాలకు గడసంతల మధుసూదన్, కార్యనిర్వాహక కార్యదర్శి 9000989671ను సంప్రదించాలని కోరారు.

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్ 2024 ఆలేరు పాఠశాల సైన్స్ ఉపాధ్యాయుని ఎంపిక

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఇండియా ఇంటర్నేషనల్ సైన్స్ ఫెస్టివల్, ఐఐఎస్ఎఫ్-2024, నవంబర్ 30 నుండి డిసెంబర్ 3 వరకు అస్సాం రాష్ట్రంలోని గుహవటి ఐఐటీలో జరిగే ఫెస్టివల్ కు ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జీవ శాస్త్ర ఉపాధ్యాయుడు రెడ్డిపల్లి సైదులు ఎంపికయ్యారు. ఇది భారత విజ్ఞాన శాస్త్ర సాంకేతి శాస్త్ర సాంకేతికత మంత్రిత్వ శాఖ, భూవిజ్ఞాన శాఖ మంత్రిత్వ శాఖ, విజ్ఞాన భారతి ఆధ్వర్యంలో జరగనుంది. విజ్ఞాన శాస్త్రం అందరికోసం, ఆరోగ్యవంతమైన, అభివృద్ధి తో కూడిన అర్ధవంతమైన జీవితాన్ని గడపడం కోసం అన్న థీమ్ తో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. భారతదేశంలో ఉన్న మేధావులైన శాస్త్రవేత్తలు, విజ్ఞానశాస్త్రంలో మేధావులు, విజ్ఞాన శాస్త్ర ఉపా ధ్యాయులు, పాఠశాల విద్యా ర్థులు పాల్గొంటారు. విజ్ఞాన శాస్త్ర అనుభవాలను పంచుకొని దేశ నలుమూలల విజ్ఞాన శాస్త్రాన్ని పంచడం కోసం ఈ కార్యక్రమం ఏర్పాటు చేయ బడింది. ఈ ఫెస్టివల్ లో పాల్గొనేందుకు ఆహ్వానం పొందిన సైదులు మాట్లాడుతూ, ఐఐఎస్ఎఫ్ 2024 నుండి ఆహ్వానం రావడం చాలా ఆనందంగా ఉందని, పాల్గొన్న తర్వాత అనుభవాలను పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయులతో పంచుకుంటానని తెలియజేశారు.ఆహ్వానం అందుకున్న సైదులును పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు దాసరి మంజుల, ఎన్సీసీ అధికారి దూడల వెంకటేష్, స్కూల్ అసిస్టెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పసుపులేటి నరేంద్రస్వామి, రావుల సత్యనారాయణరెడ్డి, పీడీ పూల నాగయ్య, పోరెడ్డి రంగయ్య, పరమేశ్, శంకర్‌రెడ్డి, సైదులు,పంగ మేఘరాజు, శ్రీధర్, మల్లేశం తోటి ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.



బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగం..!

- 2010లోని డిగ్రీ పూర్తి
- 2009 నుంచి 2012 వరకు స్వచ్ఛంద సంస్థలో పనిచేసినట్టు బోగస్ సర్టిఫికెట్

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరిలోని బాలల పరిరక్షక విభాగంలో బోగస్ సర్టిఫికెట్‌తో కేర్ టేకర్ (అలివేలు)గా (మహిళా శిశు సంక్షేమ శాఖలో) ఉద్యోగం సంపాదించిందనే ఆరోపణలు ఉన్నాయి. వివరాలను పరిశీలిస్తే అలివేలు అనే కేర్ టేకర్ 2010 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసింది. కానీ ఆమె 2009 నుంచి 2012 వరకు స్వచ్ఛంద సంస్థల పని చేసినట్లు భోగస్ సర్టిఫికేట్ తీసుకువచ్చింది. 2010 సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన ఆమె, ఒకవేళ స్వచ్ఛంద సంస్థలో పనిచేసిన 2011 సంవత్సరం నుంచి పనిచేయాల్సి ఉంది. కానీ 2009 నుంచి పనిచేసినట్లు బోగ సర్టిఫికెట్ తో ఆమె నిజంగానే తప్పు సర్టిఫికెట్ తీసుకొచ్చినట్లు తెలుస్తుంది.కాగా ఇటీవల భువనగిరిలో బాలసదరంలో ఇద్దరు వికలాంగబాలికలపై అత్యాచారం చేసిన ఆరోపణలతో ఇద్దరు ఉద్యోగులు సస్పెండ్ కాగా, కేర్‌టేకర్ (అలివేలు) పనిచేస్తున్న ఆమె తమ పలుకుబడితో సస్పెండ్ కాకుండా జాగ్రత్త వహించిందనే ఆరోపణలు ఉన్నాయి.బోగస్ సర్టిఫికెట్‌తో ఉద్యోగం పొందిన ఆమె కేర్‌టేకర్‌గా ఉండి , బాలికలపై దాడి జరిగిన విషయంలో శిక్ష నుంచి ఆమె తప్పించుకుందని అందుకు సంస్థకు సంబంధించిన జిల్లా అధికారి సహకరించాడనే ఆరోపణలు ఉన్నాయి.ఇందులో ఇన్స్టిట్యూషనల్ కేర్ టేకర్‌గా తన విధుల పట్ల నిర్లక్ష్యం వహించినా తన రాజకీయ పలుకుబడితో ఉద్యోగాన్ని నిలుపుకున్నదని, కాగా ఆమె సర్టిఫికెట్లను పరిశీలించగా , ఆ సర్టిఫికెట్లు బోగస్ బోగస్‌గా తేలిందని ఫిర్యాదు చేశారు.అలివేలు అనే కేర్ టేకర్ 2010 సంవత్సరంలో రెగ్యులర్ డిగ్రీ ఉత్తీర్ణత కాగా 2009 నుండి 2012 వరకు ఒక స్వచ్ఛందసంస్థలో పని చేసినట్లు ఒక సర్టిఫికెట్‌ను, 2014 నుండి 2018 వరకు మరొక సంస్థలో పనిచేసినట్లు మరొక బోగస్ సర్టిఫికెట్‌ను సృష్టించి ఉద్యోగం పొందిందన్న ఆరోపణలు ఉన్నాయి. ఏకకాలంలో డిగ్రీ చదవడం, స్వచ్ఛంద సంస్థలో పనిచేసినట్లు ఉండడంతో వ్యవహారం బయటపడింది. కాగా 2010 సంవత్సరంలో మేడ్విన్,యూనిసెఫ్ ఫండ్స్‌తో పనిచేసే ఆర్గనైజేషన్ 2010లో మూత పడినట్లు సమాచారం.2010 తర్వాత సంస్థకు ఎలాంటి ఫండ్స్ రాలేదు. కానీ ఆమె నారాయణకేడ్‌లో 2014 నుండి 2018 వరకు ప్రజాభ్యుదయ సేవా సొసైటీలో స్వచ్ఛంద సంస్థలో పని చేసినట్లు బోగస్ సర్టిఫైడ్ జతపరిచారు.బోగస్ సర్టిఫికెట్లతో ఉద్యోగం పొంది, ప్రభుత్వాన్ని మోసం చేసిన కేర్ టేకర్‌పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకొని ఆమె వేతనాన్ని రికవరీ చేయాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో యాదాద్రి భువనగిరి పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్‌కు ఫిర్యాదు చేశారు.ఈ విషయంపై ఏవోను వివరణ కోరగా ఫిర్యాదు అందిన విషయం వాస్తవమేనని, సంబంధిత శాఖ అధికారి డీబ్ల్యూడీఓ నర్సింహారావుకు విషయాన్ని పంపించామన్నారు.


Osmania University
UK157926
FACULTY OF SCIENCE
Provisional Certificate
This is to certify that Y. ALIVELU
son/daughter of RAMULU
passed the BACHELOR OF SCIENCE
Examination of this University held in APRIL/MAY 2010
Part I SECOND DIVISION
Second Language TELUGU
Part II FIRST DIVISION
Hyderabad
'Attested'


PRAJA ABHYUDAYA SEVA SOCIETY
SERVICES CERTIFICATE
We always appreciate her in valuable work efficiency she has been observed as Honest and fully hard working Person. We have nothing to say against her moral character.
Wishing to her for success in every step
'Attested'


SOCIETY FOR HEALTH, AGRICULTURE AND RURAL PEOPLE
Regd. No. 1217/81
Narasimha Chari
Executive Director
SERVICES CERTIFICATE
We have nothing to say against her moral character and always appreciate her invaluable work efficiency. She has been observed as honest and fully hard working person.
Wishing her for every step success in the field of his working trends
Yours faithfully
Narasimha chari
Executive Director
SHARP.
'Attested'

దేవాదుల ప్రాజెక్టు ద్వారా కాలువలకు సాగు నీరందించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్

దేవాదుల ప్రాజెక్టు ద్వారా ఆలేరు మండలంలోని అన్ని గ్రామాలకు నీటిపారుదల శాఖ వెంటనే సాగునీరందించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు.ఆలేరు మండలం టంగుటూరు,పటేల్‌గూడెం గ్రామంలో దేవాదుల ప్రాజెక్టులో భాగంగా 15 సంవత్సరాల కింద నిర్మించిన అసంపూర్తి కాలువలను సీపీఐఎం ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్, బృందం సభ్యులు పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆలేరు ప్రాంతానికి సాగు నీరు అందించాలని, దేవాదుల ప్రాజెక్టు నిర్మాణంలో భాగంగా ఆశ్వరావుపల్లి రిజర్వాయర్ నుండి కాలువలను తవ్వి, లైనింగ్ వేశారన్నారు.కానీ ఎక్కడనుండి ఐతే సాగు నీరు అందించాలో అక్కడ నుండి కాలువలను పూర్తి చేయకుండా వదిలేశారన్నారు.ఆలేరు ప్రాంతానికి సాగునీరుఅందించకుండా పాలకవర్గాలు 15 ఏండ్లుగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని పేర్కొన్నారు.కాలువలలో పిచ్చిమొక్కలు పెరిగి నిరుపయోగంగా ఉన్నాయని, సాగుకు యోగ్యమైన భూములను సేకరించి కాలువలను తవ్వి వృధాగా వదిలివేయడం ప్రభుత్వాల నిర్లక్ష్యానికి నిదర్శనమని దుయ్యబట్టారు. ప్రభుత్వంలో భాగమైన స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి స్పందించి ఆసంపూర్తిగా ఉన్న కాలువలను నిర్ణీత గడువులోగా పూర్తి చేసి, రైతులకు నష్టపరిహారం రాని వారికి 2013 పునరావాస చట్టం ప్రకారం పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తమ పార్టీ ఆధ్వర్యంలో ఆలేరు ప్రాంత రైతులను పెద్ద ఎత్తున సమీకరించి ఆందోళన,పోరాటాలను చేస్తామని హెచ్చ రించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల, పట్టణ కార్యదర్శులు దూపటి వెంకటేష్, ఎంఎ ఇక్బాల్,మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్య రాజయ్య, నల్లమాస తులసయ్య, దాసి శంకర్, గనగాని మల్లేశం ,మడిపల్లి ఉప్పలయ్య, కూరాకుల మల్లికార్జున్, గ్యార అశోక్, నల్లమాస ఉదయ్, మాదాని నవీన్ పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

- ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని నల్గొండ, వరంగల్, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి అన్నారు.బుధవారం, యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి, పదవ తరగతి విద్యార్థులతో మాట్లాడారు.వారిని ఆంగ్ల భాషలో మాట్లాడమని సూచించారు.పదవతరగతి వార్షికపరీక్షలకు సిద్ధం కావాలని మంచి జీపీఏ సాధించాలని ప్రోత్సహించారు. ఉపాధ్యాయులను అడిగి పలు సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ఎస్. కృష్ణారెడ్డి పాఠశాల సమస్యలను ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు.పాఠశాలలో అదనపు తరగతి గదులను మంజూరు చేయించాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులను వెంటనే వచ్చే విధంగా చేయాలని, విద్యార్థులకు ఇచ్చే రైస్‌క్వాంటిటీ పెంచాలని, కాంప్లెక్స్ పాఠశాలకు ఆఫీస్ సబార్డినేట్ పోస్టును మంజూరు చేయించాలని కోరారు.ఈ కుబేర్‌లో పెండింగ్ బిల్లులను మంజూరు చేయించారని కోరారు. ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుకోవడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు మెతుకు సైదులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సమస్యలు తెలుసుకునేందుకే రాత్రి నిద్ర

- ఎస్సీ బాలుర వసతిగృహంలో కలెక్టర్ రాత్రి నిద్ర

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

సాంఘిక సంక్షేమ వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకునేందుకు రాత్రి నిద్ర కార్యక్రమం చేపట్టినట్టు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 89 కూడా వసతిగృహాల్లో బుధవారం ఆర్డీవో, తహసీల్దార్, ఎంపీడీవో స్థాయి అధికారులు రాత్రి నిద్ర కార్యక్రమం సాంఘిక సంక్షేమ హాస్టళ్లతో పాటు అంగన్వాడీకేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలో తనిఖీ చేసి సమస్యలపై అధ్యయనం చేస్తామన్నారు. సత్వరం పరిష్కరించే సమస్యలను దీర్ఘకాలిక సమస్యలను గుర్తించి పరిష్కరిస్తామన్నారు. వరిధాన్యం కొనుగోలు కేంద్రంలో యాదాద్రి భువనగిరి జిల్లా రాష్ట్రంలోని మూడవ స్థానంలో వరి ధాన్యానికి రూ 322 కోట్లు సన్న రకాల వడ్లను గింజ వదలకుండా కొనుగోలు చేస్తామన్నారు.ఎస్సీ బాలురవసతి గృహంలో ఆయన రాత్రి బస చేశారు.సాయంత్రం 4. 30 నిమిషాలకు వచ్చిన కలెక్టర్ హాస్టల్ పరిసర ప్రాంతమంతా పర్యవేక్షించి పరిశీలించారు.మరుగుదొడ్లను మూత్రశాలలను నీటివసతిని పరిశీలించారు.ప్రతినెలా నియమించిన అధికారులు వసతిగృహాలను పర్యవేక్షిస్తారన్నారు. విద్యార్థులతో మాట్లాడి విద్యార్థుల భోజన సౌకర్యార్థం రేకుల షెడ్ నిర్మించేందుకు ఎస్టిమేషన్ వేయాల్సిందిగా ఆదేశించారు. గైరాజరైన విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్ చేసి మాట్లాడారు. అంతకుముందు మండల పరిషత్ కార్యాలయంలో కుటుంబ సమగ్ర సర్వే డేటా ఎంట్రీ కార్యక్రమాన్ని పరిశీలించారు. వసతిగృహంలో విద్యార్థులకు ప్రభుత్వం నుంచి సరఫరా అవుతున్న గుడ్లు, బియ్యం, పప్పులు, కూరగాయలను క్షుణ్ణంగా పరిశీలించారు. నాణ్యతలేని గుడ్లు బియ్యంను తీసుకోవద్దని సాంఘిక సంక్షేమవసతి గృహాధికారికి సూచించారు.విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లు లైట్లు ఏర్పాటు చేయాల్సిందిగా సూచించారు.అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.విద్యార్థులతో మాట్లాడే విద్యపై సమీక్ష చేశారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ ఆర్డీవో శేఖర్‌రెడ్డి,మండల ప్రత్యేక అధికారి జైపాల్ రెడ్డి,తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో నరసింహారావు,ఆర్ఐ జుబేర్, వసతి గృహ సంక్షేమ అధికారి సుధాకర్,పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయండి

- జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మంగ నర్సింహులు

నవతెలంగాణ-యాదగిరిగుట్టరూరల్

సీపీఐ(ఎం) యాదాద్రి భువనగిరి జిల్లా మూడవ మహాసభలు డిసెంబర్ 15, 16,17వ తేదీల్లో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని ఎస్.ఎం.రెడ్డి ఫంక్షన్‌హాలులో జరుగుతున్నాయని మహాసభల జయప్రదం కోసం యాదగిరిగుట్ట, పెద్దకందుకూరు గ్రామాలలో గోడరాతలు రాశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మంగ నర్సింహులు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లావ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక ప్రజాపోరాటాలు నిర్వహించామన్నారు.ప్రజలు ఎదుర్కొంటున్న సాగునీటి సమస్య, తాగునీటి సమస్య, మూసి కాలుష్య సమస్య, పరిశ్రమల కాలుష్య సమస్య అనేకరకాల ప్రజాపోరాటాలను సీపీఐ(ఎం) నిర్వహించిందన్నారు.అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం, గత 10 ఏండ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల ప్రయోజనాన్ని పక్కకు పెట్టి అధికారం కోసం కమీషన్ల కోసం పరిపాలించారు తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో జరిగే సీపీఐ(ఎం) జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి బబ్బూరి పోశెట్టి, డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పెద్దకందుకూరు మాజీ సర్పంచ్ భీమగాని మాధవి రాములుగౌడ్, మాజీ సర్పంచ్ భీమగాని రాములుగౌడ్, మండల నాయకులు కాలే స్వామి తదితరులు పాల్గొన్నారు.

డిసెంబర్ 22న గాంధీ జాతీయస్థాయి సుస్థిర విజ్ఞానసదస్సు

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో డిసెంబర్ 22న యాదగిరిగుట్టలో నిర్వహించే జాతీయ గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు 2024 విజయవంతం చేయాలని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య విజ్ఞప్తి చేశారు. బుధవారం హైదరాబాద్ మినిస్టర్స్ క్వార్టర్స్‌లో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మెన్ డాక్టర్ గున్న రాజేందర్‌రెడ్డి పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గాంధీ 100 ఏండ్ల కింద స్వదేశీ విజ్ఞానంతో స్వాల ంబన దిశగా, స్వాభిమానంతో గ్రామ ప్రజలు అన్ని రంగాలలో జీవించాలని తమ యొక్క విజ్ఞానాన్ని ఆచరించి పుస్తకాల ద్వారా మనకు అందజేశా రన్నారు.ఆ విజ్ఞానాన్ని అందిపుచ్చుకొని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ సంస్థ వ్యవసాయదారులకు ముఖ్యంగా ప్రకృతిని పరిరక్షించి, ప్రజలఆరోగ్యం కాంక్షించే విధంగా సేంద్రీయ వ్యవసాయం చేస్తున్న 115 మంది రైతు దంపతులకు పుడమిపుత్ర అవార్డులు, వ్యవసాయ అనుబంధ రంగాలలోసేవలు అందిస్తున్న వైద్యులకు, అధికారులకు, శాస్త్రవేత్తలకు, జర్నలిస్టులకు కిసాన్ సేవా రత్న పురస్కారాలు అందించడం అభినందనీయమన్నారు.గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ప్రారంభించనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి డాక్టర్ యానాల ప్రభాకర్‌రెడ్డి, కార్యక్రమ కన్వీనర్ పడమటిపావని, రాష్ట్ర ప్రతినిధులు డాక్టర్ మెరుగు మధు, కాలసాని సంజయ్‌రెడ్డి, గాలి రాంబాబు, బుర్ర దశరథగౌడ్, మెరుగు సునీతచంద్రమోహన్, ఏలే భిక్షపతి, పి.అర్జీప్‌రెడ్డి, వాకిటి రాంరెడ్డి, బాలరాజు, మాటూరి అశోక్, పులి వెంకటేష్, ఎం.అరుణ పాల్గొన్నారు.



అయ్యప్ప స్వాములకు అన్నదానం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని టేకులసోమారంకు చెందిన ఎండి జహంగీర్ సౌజన్యంతో స్థానిక మాలధారణ చేపట్టిన అయ్యప్ప స్వాములకు బుధవారం అన్నదానం చేశారు. అనంతరం తన తండ్రి మహబూబ్ అలీ జ్ఞాపకార్థం ఆ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు స్టేజి డయాస్‌ను బహూకరించారు.ఈ కార్యక్రమంలో నారగోని శేఖర్, నారగోని వెంకటేష్, నారగోని రాజు, బొల్లెపెల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్

వచ్చేనెల 15,16,17వ తేదీలలో చౌటుప్పల్‌లో నిర్వహించనున్న సీపీఐ(ఎం) జిల్లా మూడో మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ పిలుపునిచ్చారు. బుధవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో సీనియర్ నాయకులు ఎరుకల భిక్షపతి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.డిసెంబర్ 15 న వేలాది మందితో బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు, ఇట్టి మహాసభలో మూడేండ్లుగా జిల్లాలో చేసిన ప్రజా ఉద్యమాలను సమీక్షించుకొని భవిష్యత్ పోరాట కార్యక్రమాలను రూపొందించుకుంటామన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం చిన్న నీటి కాలువలు, బస్వాపురం రిజర్వాయర్ పనులు పూర్తి చేయడం కోసం తగినన్ని నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) చేసిన పోరాట ఫలితంగా ప్రభుత్వంలో కదలిక వచ్చిందన్నారు.ఎయిమ్స్ హాస్పిటల్‌లో పూర్తిస్థాయి వైద్య సేవలు అందుబాటులోకి తేవాలని, అలాగే ఈ ప్రాంత ప్రజలను రైతులను మూసీ విషపునీటి నుండి విముక్తులను చేయాలని కోరారు. స్థానిక పరిశ్రమల్లో స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలని, పరిశ్రమల కాలుష్యాన్ని అరికట్టాలని డిమాండ్ చేశారు.జిల్లాలో పార్టీ చేపట్టిన ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని ప్రజలంతా ఆదరించాలని కోరారు. ప్రభుత్వం అందించే వివిధ రకాల పెన్షన్లను రెట్టింపు చేసి అమలు చేయాలని, రైతుభరోసా కింద రెండు సీజన్లకు సంబంధించి రూ.15 వేలను తక్షణమే రైతుల ఖాతాలో జమ చేయాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో రైతు సంఘం జిల్లా సహాయకార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు కందాడి దేవేందర్‌రెడ్డి,సయ్యద్‌ఉమర్, మంద కిరణ్, మేకలబాబు, పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇండ్లు, స్థలాలు ఇవ్వాలి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

అర్హులైన పేదలందరికీ ఇండ్లు, ఇండ్ల స్థలాలు, తెల్ల రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. ఆలేరు మండల కేంద్రంలో బుధవారం సుభాష్‌నగర్,మహాలక్ష్మి రైస్‌మిల్ కాలనీలలో ఇంటింటికి సీపీఐ(ఎం) కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఇక్బాల్ మాట్లాడుతూ పట్టణంలో వందలాదిమంది పేదలు ఇండ్లు, స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఉమ్మడి కుటుంబంలో ఉండి వివాహాలు జరిగి, అద్దె ఇండ్లలో కాలం వెల్లదీస్తున్నారని పేర్కొ న్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు వెంటనే ప్రభుత్వం అమలు చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో నాయకులు ఘనగాని మల్లేశం, మోరిగాడిఅజయ్, వడ్డెమానువిప్లవ్, బోనగిరిగణేష్, కాసులనరేష్,మాదని నవీన్ పాల్గొన్నారు.



సమగ్ర సర్వే 98 శాతం పూర్తి



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింట సర్వే చౌటుప్పల్ మండలంలోని 26 గ్రామపంచాయతీలలో 98 శాతం పూర్తయిందని మండల అభివృద్ధి అధికారి బి సందీప్ కుమార్ బుధవారం తెలిపారు. ఈనెల 9 నుండి ప్రారంభమైన ఇంటింటి సమగ్ర సర్వే 103 మంది ఏన్యూమర్వటర్ల 14,482 ఇండ్లను సందర్శించి ఆయా కుటుంబాలకు సంబంధించిన సామాజిక, ఆర్థిక, ఉపాధి, విద్య రాజకీయ,కుల వివరాలకు అన్ని వివరాలను సేకరించడం జరిగిందని తెలిపారు. మండలంలో గ్రామపంచాయతీలల్లో ఆవాస గ్రామాలలో ఎవరైనా మిగిలి ఉంటే, అందుబాటులో లేకుంటే,నమోదు కానీ కుటుంబాల వారు దయచేసి 100 శాతం నమోదు చేయించుకోవాలని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో 9281489557 ద్వారా కానీ గ్రామపంచాయతీ కార్యదర్శిని సంప్రదించి సమగ్ర సర్వేను నమోదు చేయించుకోవాలని తెలిపారు.

పంచాయతీ సెక్రటరీల నూతన కమిటీ ఎన్నిక



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పంచాయతీ సెక్రెటరీలు నూతన కార్యవర్గం మండలకేంద్రంలో బుధవారం ఎన్నికైంది.గతంలో ఉన్న పంచాయతీసెక్రెటరీ సెంట్రల్ ఫోరం నుండి బయటికి వచ్చి నూతనంగా టీపీఎస్ఎఫ్ కొత్త బాడీ నియామకం కాగా, నూతన అధ్యక్షుడిగా కేతవాత్, సర్వర్‌నాయక్, ఉపాధ్యక్షునిగా మామిడిగల్ల ఇందిరా, జనరల్ సెక్రెటరీగా, కందుకూరి కనకరాజుఎకగ్రీవంగా ఎన్నిక య్యారు. కొత్త బాడీ ఎన్నికను ధ్రువీకరించాలని కోరుతూ ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్‌కి కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. నూతన అధ్యక్షుడు మాట్లాడుతూ పంచాయతి సెక్రటరీ లో సమస్యలపై ఎప్పుడు పోరాడటంలో టీపీఎస్ఎఫ్ ముందుంటుందన్నారు.

ఆస్తిపన్నును వందశాతం వసూలు చేయాలి

- **జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఆస్తిపన్నును వందశాతం వసూలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. బుధవారం నల్గొండ మున్సిపల్ కార్యాలయంలో మున్సిపాలిటీ కార్యక్రమాలపై కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. అన్ని విభాగాల సిబ్బంది, వారి విధులు తెలుసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ మున్సిపాలిటీ ద్వారా వసూలు చేసే ఆస్తి పన్నుకు సంబంధించి నూటికి నూరు శాతం వసూలు చేయాలని, ముఖ్యంగా మున్సిపాలిటీ ద్వారా ఆదాయం వచ్చే కార్యక్రమాలపై దృష్టి కేంద్రీకరించాలని అన్నారు.మున్సిపాలలిటీ పరిధి లో చేపట్టిన తాగునీటి ట్యాంకుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేయాలని చెప్పారు. మున్సిపల్ సిబ్బంది సమయపాలన పాటించాలని, విధుల పట్ల ఎవరు నిర్లక్ష్యం వహించిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పెయిడ్ లైసెన్సులకు సంబంధించి 100 శాతాన్ని వసూలు చేయాలని అన్నారు. మున్సిపాలిటీ ద్వారా చేపట్టిన పనులన్నీటిని త్వరితగతిన పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాల్సిందిగా ఆదేశించారు. నల్గొండ మున్సిపాలిటీకి జిల్లా యంత్రాంగం తరపున నూటికి నూరు శాతం సహకారాన్ని అందిస్తామని ఆమె తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్, పబ్లిక్ హెల్త్ ఈఈ సత్యనారాయణ, మున్సిపల్ మేనేజర్ శైలజ, స్థానిక తహసిల్దార్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యా ప్రమాణాలు పెంచేందుకు కృషి

- **ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి**

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు.మండలంలోని సర్వేలు గ్రామంలోని గురుకుల పాఠశాలలో రూ18.62 కోట్లతో నిర్మించిన పాఠశాల నూతన భవన నిర్మాణ సముదాయాన్ని బుధవారం ఆయన ప్రారంభించారు.అనంతరం నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రపంచ స్థాయి విద్యా ప్రమాణాలు పాటించేలా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. కార్పొరేట్ స్కూళ్లను తలదన్నేలా ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం రాష్ట్రంలో విద్యాభివృద్ధి కోసం కృషి చేస్తుందన్నారు. దేశంలోనే సర్వేలు గురుకుల పాఠశాలకు ఉన్నతమైన చరిత్ర ఉందన్నారు.పాఠశాల ఏర్పాటుకు మద్ది నారాయణరెడ్డి 44 ఎకరాల స్థలమిచ్చి గొప్ప మనస్సు చాటుకున్నాడన్నారు. మాజీ ప్రధాని పీవీ.నర్సింహారావు చేతుల మీదుగా మునుగోడు నియోజకవర్గంలోని సర్వేలు గ్రామంలో గురుకుల పాఠశాల ప్రారంభించడం మనఅదృష్టంగా భావించాలన్నారు.ఎంతో మంది పేద విద్యార్థులను ఈ పాఠశాల ఉన్నతులుగా తయారు చేసిందన్నారు.డబ్బుతో వచ్చే గౌరవం కన్నవిద్యతో వచ్చే గౌరవం గొప్పదన్నారు.చదువుకుంటే ఎన్నో అద్భుతాలు సృష్టించొచ్చన్నారు. చదువు అనే ఆయుధాన్ని ఎవరు దొంగలించలేరన్నారు. మునుగోడులో రూ.300 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటు చేశానన్నారు. నియోజకవర్గంలో మండలానికి 5 పాఠశాలల చొప్పున 30 స్కూల్ లను నిర్మించేలా కృషి చేస్తానన్నారు. పాఠశాల ఆవరణలో త్వరలోనే ఇంకో డార్మెంటరీ హాల్‌ను నిర్మిస్తానన్నారు. పిల్లలందరూ ఎటువంటి ఇబ్బందులూ లేకుండా విద్యను కొనసాగించాలన్నారు. పిల్లల ఆరోగ్యం, ఆహారం విషయంలో తేడా రావొద్దన్నారు.పాఠశాల స్థలదాత మద్ది నారాయణరెడ్డి విగ్రహంతో పాటు, డాక్టర్ బీఆర్ అంబేద్కర్, వల్లభాయ్ పటేల్, అబ్దుల్ కలాం విగ్రహాలకు పూలమాలలేసి నివాళులర్పించారు. సర్వేలు గురుకుల నూతన పాఠశాల భవన సముదాయానికి ఫర్నీచర్‌తో పాటు ఇతర వసతులు సమకూర్చిన దివిస్ లాబోరేటరీ యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. స్థలదాత కుటుంబసభ్యులు రుక్మారెడ్డి-అలివేలు దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో గురుకుల విద్యాలయ సంస్థ కార్యదర్శి రమణ



కుమార్, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డిరాజు, అల్యూమిని అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు నరేందర్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, మల్లేశం, వెంకట్‌రెడ్డి, దివీస్ జనరల్‌మేనేజర్ సుధాకర్‌రెడ్డి, డీఈవో సత్యనారాయణ, ఎంఈఓ జీ.శ్రీనివాస్, ప్రిన్సిపాల్ వెంకటేశం, కళాశాల ప్రిన్సిపాల్ సతీష్,మండల స్పెషల్ ఆఫీసర్ జైపాల్‌రెడ్డి, ఎంపీడీఓ నర్సింహారావు, తహసీల్దార్ కృష్ణ, మాజీ ఎంపీపీ గుత్తా ఉమా, జెడ్పీటీసీ వీరమల్ల భానుమతి,చిలుకూరి ప్రభాకర్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు మానుపాటి సతీష్, షబ్బీర్‌అలీ, పబ్బు రాజుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలి

- **సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్**

నవతెలంగాణ-చౌటుప్పల్

యాదాద్రి భువనగిరి జిల్లా సమగ్రాభివృద్ధి కోసం పోరాటాలు నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎమ్‌డి.జహంగీర్ తెలిపారు. బుధవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని పైలాన్ పార్కులో ఆ పార్టీ జిల్లా మూడో మహాసభల కరపత్రాలను ఆ పార్టీ నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 15,16,17వ తేదీల్లో పట్టణకేంద్రంలోని ఎస్ఎం.రెడ్డి గార్డెన్స్‌లో జిల్లా మహాసభలు నిర్వహించనున్నట్టు తెలిపారు.జిల్లా ఆవిర్భవించి ఎనిమిదేండ్లు గడుస్తున్నా అనేక ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోలేదన్నారు. దశాబ్దాలుగా సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. వ్యవసాయ జీవనాధారమైన చిన్న, సన్నకారు, మధ్య తరగతి రైతాంగం సరైన సాగునీటి వసతి లేక సతమతమవుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సాగునీరు లేక వందల ఎకరాల భూములు బీడు భూములుగా మారాయన్నారు. మూసీ కాలుష్య జలాలతో పండిన పంటలకు ఆదరణ తగ్గుతుందన్నారు. ఎన్నో ఏండ్లుగా ఎదురుచూస్తున్న బస్వాపురం ప్రాజెక్టు నిర్మాణం, పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం, గంధమల్ల



రిజర్వాయర్ పనులు నత్తనడకన సాగుతున్నాయన్నారు. ఈ ప్రాజెక్టులకు సరిపడా నిధులు విడుదలచేయాలని, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్రకమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహా, బట్టుపల్లి అనురాధ, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, బూర్గు కృష్ణారెడ్డి, బండారు నర్సింహా, మండల, మున్సిపల్ కార్యదర్శులు గంగదేవి సైదులు, గోశిక కరుణాకర్, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్, నాయకులు రాగీరు కృష్ణయ్య, చీరిక సంజీవరెడ్డి, దండ అరుణ్‌కుమార్, ఆదిమూలం నందీశ్వర్, పల్లె మధు, శివ, తడక మోహన్, ఉష్కాగుల రమేశ్, బొజ్జ బాలయ్య, ఉష్కాగుల శ్రీను, ఎమ్‌డి.రేష్మ, ఎమ్‌డి ఖాసీమ్, బోదాసు వెంకటేశం, కొండె శ్రీశైలం, బొడ్డు అంజిరెడ్డి పాల్గొన్నారు.

జిల్లాలో రూ.386.24 కోట్ల విలువచేసే లక్షా 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు

- **సన్న ధాన్యం అమ్మిన రైతులకు రూ.కోటీ 51లక్షల బోనస్ చెల్లింపు**
- **కలెక్టర్ ఇలా త్రిపాఠి**

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



ఈ వానాకాలం ధాన్యం సేకరణలో భాగంగా నల్గొండ జిల్లాలో ఇప్పటివరకు 27 వేల 936 మంది రైతుల నుండి 386 కోట్ల 24 లక్షల రూపాయల విలువ చేసే లక్ష 66 వేల 485 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ధాన్యం సేకరణలో భాగంగా జిల్లాలో 346 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ధాన్యం అమ్మిన రైతులకు చెల్లింపులలో భాగంగా 22,515 మంది రైతులకు 318.54 కోట్ల రూపాయల చెల్లింపులు చేసినట్లు ఆమె వెల్లడించారు. 8001 మెట్రిక్ టన్నుల సన్నధాన్యం కొనుగోలు సన్నధాన్యం కొనుగోలుకు ప్రత్యేకంగా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఇప్పటివరకు1547 మంది రైతుల ద్వారా 8001 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని, ఇందుకుగాను 512 మంది రైతులకు 7 కోట్ల రూపాయలు చెల్లించడం జరిగిందని, మిగతా మొత్తం త్వరలోనే చెల్లించనున్నట్లు కలెక్టర్ వెల్లడించారు సన్నధాన్యానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ. 500 బోనస్ చెల్లింపులో భాగంగా కోటీ 51 లక్షల రూపాయలను రైతులకు బోనస్ గా ఇచ్చామని ఆమె తెలిపారు.

సైబర్ నేరాలపై అవగాహనా సదస్సు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



పట్టణంలోని చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైబర్ నేరాలపై మరియు మత్తుమందు డ్రగ్స్ గంజాయి వంటి నేరాలపై జిల్లా కళాబృందంచే అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సీఐ చరమందరాజు మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాలకు దూరంగా ఉండాలన్నారు తమ వ్యక్తిగత వివరాలను బ్యాంకు ఖాతా నెంబర్లను ఎట్టి పరిస్థితిలో బహిర్గతం చేయవద్దన్నారు మెసేజీలు ఓటిపి కోడ్లకు స్పందించవద్దన్నారు. నేర ప్రవృత్తికి దూరంగా ఉంటూ తమ లక్ష్యసాధన కోసం కృషి చేయాలన్నారు. జీవితంలో ఉన్నత విద్య అనేది కీలకమైన దశ అన్నారు. దీనిపై దృష్టి సారించి చక్కని పరిజ్ఞానం పొందటంతో పాటు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఇది తమ బావి జీవితంలో ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. నేరాల విషయమై ఏమైనా అనుమానం ఉన్నట్లయితే పోలీస్ స్టేషన్కు ఫోన్ చేయవచ్చన్నారు ఎస్సై ముత్తయ్య మాట్లాడుతూ విద్యార్థులు వాహనాలను నడపరాదని అదువేగంగా వాహనాలు అడగడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు. సైబర్ నేరాలకు దూరంగా ఉండాలన్నారు తన వ్యక్తిగత వివరాలను ఎవరికి ఇవ్వవద్దన్నారు డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు జాడ తెలిసినట్లయితే తనకు ఫిర్యాదు చేయవచ్చు అన్నారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామన్నారు. సైబర్ నేరాల వలన జరిగే అనర్థాలను కూలంకుషంగా వివరించారు విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చైతన్య ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపల్ సాయి రెడ్డి ప్రతాపరెడ్డి, ఉపాధ్యాయులు ఏఎస్ఐ రమేష్ కానిస్టేబుల్ నాగరాజు నరేష్ పోలీస్ కళాబృందం ఇన్‌చార్జిలు ఎల్లయ్య గోపయ్య రంగారావు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-కట్టంగూర్



ప్రభుత్వం మహిళలకు పథకాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని ఏపీఎం కస్వరాజు సైదులు సూచించారు. ఇందిర మహిళా శక్తి తెలంగాణ సంబరాలలో భాగంగా బుధవారం మల్లారం, ముత్యాలమ్మగూడెం, చెరువు అన్నారం గ్రామాలలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న 10 లక్షల ప్రమాద బీమా, లోన్ బీమా, సున్నా వడ్డీ రుణాలు, పాడి గేదెలు, పెరటి కోళ్ల పెంపకం వంటి పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో సీసీలు వెంకన్న శంకర్, మల్లీశ్వరి, గ్రామ సంఘం అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

శివ స్వాముల మహా పడిపూజ

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శివాలయంలో శివస్వాముల ఆధ్వర్యంలో మహా పడిపూజ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సతీమణి వేముల పుష్ప, మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ వేర్వేరుగా సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శివ స్వాములు పాల్గొన్నారు.

దొంగలు బాబోయ్ దొంగలు

- **పట్టపగలే మాయ చేస్తూ ఒంటిపైనున్న బంగారం అపహరణ**

నవతెలంగాణ-ఆలేరుటౌను

దొంగలు బాబోయ్ దొంగలు పట్టపగలే అమాయకులైన వారిని ట్రాప్ చేస్తూ, మాయ మాటలు చెప్పి, దొంగలు పడ్డారు జాగ్రత్త , నీ ఒంటి మీద ఉన్న బంగారం తీసేసి కాగితంలో పెట్టు.. అంటూ మాయ చేసి బంగారం చైన్ ఉంగరాలు దొంగిలించిన సంఘటన ఆలేరు మండల కేంద్రంలో మంగళవారం జరిగిన సంఘటనతో అటు పోలీసులు, ఇటు ప్రజలు అవాక్కయ్యారు. మోటకొండూరు మండలం అమ్మనబోలు గ్రామానికి చెందిన పులిగిల్ల బాలరాజు హైదరాబాదు నుండి ఆలేరుకు బస్సులో వచ్చి బస్‌స్టేషన్‌లో దిగాడు. మెయిన్ రోడ్ మీదుగా బజ్జూరి సీడ్స్ వరకు రాగా, కాపు కాసిన ఇరువురు దొంగలు రోడ్డు అవతల వైపు, ఒక ప్రైవేటు బస్సు చాటున మోటార్ సైకిల్ పై ఒకరు ఉండి, మరోకరు బాధితుడు వద్దకు వచ్చి పోలీసునని సార్ పిలుస్తున్నాడ అంటూ, మోటార్ సైకిల్ పై ఉన్న వ్యక్తి వద్దకు తీసుకెళ్లాడు. దొంగలు పడ్డారు తెలుసా అంటూ ప్రశ్నించాడు. బాధితుడు తెలియదన్నాడు. దొంగలు పడ్డారు పే మీద బంగారు ఆభరణాలు పెట్టుకొని తిరగవద్దు, నీ మంచికే చెబుతున్నాను. బాధితుడు సరే మంచిది అంటూ షాపులోకి వెళ్లి తీస్తానంటే, లేదు ,లేదు ఇక్కడే సారు ముందు తీయాలని, దొంగ



దబాయించాడు. బాధితుడు 25 ఉన్న బంగారు ఆభరణాలు తీయడంతో ఈ పేపర్‌లో పొట్లం కట్టుకో అంటూ ఒక కాగితం ఇచ్చారు. బంగారం కాగితంలో పెట్టి జేబులో పెట్టుకోగా, అది ఎంట్రీ చేయాలి ఇవ్వు అంటూ, తన పొట్లం జోబులో పెట్టుకొని, ఇంకో పేపర్ పొట్లం మరొక దొంగ బాధితుడు జేబులో పెట్టగా, తన వస్తువులు, తనకు ఇవ్వాలంటూ మోటార్ సైకిల్ ఆపే ప్రయత్నం చేసినప్పటికీ, ఇరువురు మోటార్ సైకిల్ పై పరారైనట్లు బాధితుడు బాలరాజు చెప్పారు. ఇరువురు దొంగలు దాదాపు 30 వ సంవత్సరాల వయసులోపే ఉన్నవారని బాధితుడు తెలిపారు. బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు, ఎస్సై రజనీకర్ వి తెలిపారు . గుర్తుతెలియని వ్యక్తుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, గుర్తు తెలియని వ్యక్తులు పిలిసి మాయమాటలు చెప్తే పిలిస్తే వెళ్ళవద్దని, పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ తెలిపారు.

పది జీపీఏ సాధించాలి

నవతెలంగాణ-పెద్దవూర

పదవ తరగతి విద్యార్థులు ఫైనల్ పరీక్షలో మంచిగా చదివి పదికి పది జీపీఏ సాధించి పాఠశాలకు, తల్లిదండ్రులకు సమాజానికి మంచి గుర్తింపు తీసుకరావాలని మండల విద్యాధికారి తరిరాము సూచించారు. మంగళవారం వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాలను పరిశీలించారు. ఈసందర్భంగా రికార్డులు, వంట గది, పరిసరాలు పరిశీలించి మాట్లాడారు. పాఠశాలల అభివృద్ధికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెడుతుందని వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం ఎంఈఓ ను ఉపాధ్యాయులు ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో సీఆర్పీ శంకర్, ఉపాధ్యాయులు వసంత కుమార్, హిమావంత్ రెడ్డి, రామకృష్ణా రెడ్డి, రామాంజిరెడ్డి, సమత, శకుంతల, వెంకటయ్య, లెనిన్‌బాబు, సూర్యనారాయణ, అయేషా తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థినుల ఆత్మరక్షణకు కరాటే ఒక ఆయుధం

నేటి సమాజంలో బాలికలు, మహిళల ఆత్మ రక్షణకు కరాటే ఒక ఆయుధం అని వెల్మగూడెం జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు చిదేళ్ళ శ్రీనివాస్ అన్నారు. బుధవారం మండలలోని వెల్మగూడెం ఉన్నత పాఠశాలలో బాలికలకు కరాటే నేర్పిస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులకు చెక్ పెట్టాలంటే ఆడపిల్లలకు కరాటే ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వసంత కుమార్, హిమావంత్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రామాంజిరెడ్డి, సమత, శకుంతల, వెంకటయ్య, లెనిన్ బాబు, సూర్యనారాయణ, అయేషా తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన

నవతెలంగాణ-తుర్కపల్లి



మండలం నూతనంగా ఏర్పడిన ఇందిరానగర్ గ్రామపంచాయతీకి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణపనులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య భూమిపూజ చేసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. .రాష్ట్రంలో గత ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధిని మరిచి పోయారన్నారు. ఇప్పుడు కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక పిచ్చి ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రజాపాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయవత్సవాల్లో భా గంగా పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడు తుందన్నారు. గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని, గ్రామాల్లో విద్య, వైద్యం పట్ల ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ అయినాలచైతన్య మహేందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ ధనావత్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ మండలవర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్‌రెడ్డి, మండల నాయకులు పాల్గొన్నారు.

డీఈఓను సస్పెండ్ చేయాలి

- **పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్**

నవతెలంగాణ-అర్వపల్లి

సూర్యాపేట జిల్లా విద్యాశాఖ అధికారి కె అశోక్ కుమార్‌ను సస్పెండ్ చేయాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టుల, ప్రజా సంఘాలు, విద్యార్థి సంఘాల నాయకుల పట్ల నిర్లక్ష్య వైఖరితో వ్యవహరిస్తూ, అసభ్యకరంగా మాట్లాడుతూన్న అధికారిపై రాష్ట్ర, జిల్లా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇదే జిల్లా అధికారిపై గతంలో విద్యార్థి సంఘాల నాయకులు ఉన్నతాధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసిన పట్టించుకోలేదన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారి సామాన్య ప్రజలనీ సైతం లెక్కచేయకుండా ప్రయివేటు విద్యాస ంస్థలకు కోమ్ము కాస్తున్నారన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు విధులు సరిగా నిర్వహిస్తలేరని జర్నలిస్టులు అధికారుల దృష్టికి తీసుకువస్తే వారిపై దుర్భాషలాడటం సరికాదన్నారు. ఆయన అవినీతి అక్రమాలపై అవినీతి నిరోధక శాఖ అధికారులు ఓ కన్ను వేసి ఉంచాలని కోరారు. విద్యాశాఖ అధికారిపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విజ్ఞప్తి చేస్తున్నామని, లేని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ప్రమాదంలో బైక్ మెకానిక్ మృతి

- **మధుకు నివాళులర్పించిన తోటి మెకానిక్‌లు**

నవతెలంగాణ-మునుగోడు

బైక్ అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్లను ఢీకొని బైక్ మెకానిక్ మృతి చెందిన ఘటన మంగళవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని కల్వకుంట గ్రామానికి చెందిన కామల్ల మధు (26) మునుగోడు మండల కేంద్రంలోని ఓ బైక్ మెకానిక్ షాప్‌లో మెకానిక్‌గా పనిచేస్తున్నాడు. రోజువారిగానే మెకానిక్ షాప్ కు వచ్చిన మధు తమ విధులను ముగించుకొని ఇంటికి వెళ్తుండగా చీకటి మామిడి గ్రామపంచాయతీ పరిధిలోని రాజీవ్ నగర్ సమీపంలో ఉన్న మూలమలుపు వద్ద బైకు అదుపుతప్పి రోడ్డు పక్కనే ఉన్న చెట్లను ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. 108 లో చికిత్స నిమిత్తం నల్గొండ ఆసుపత్రికి తీసుకెళ్లగా పరిశీలించిన డాక్టర్ అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నలగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సంఘటన స్థలాన్ని పరిశీలించారు .మృతుడి తల్లి పార్వతమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసున్నట్లు ఎస్సై ఇరుగు రవి తెలిపారు .



మధుకు ఘన నివాళులర్పించిన బైక్ మెకానిక్ లు

కామల మధు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన విషయం తెలుసుకున్న మునుగోడు బైక్ మెకానిక్ యూనియన్ ఆధ్వర్యంలో మధు చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. నివాళి అర్పించిన వారిలో హైమద్ , పోలగోని ప్రకాష్, వరంగాంటి శంకర్ , సిలువేరు లక్ష్మణ్, వీరమల్ల నరసింహ, మల్లేష్, పాలకూరి నరసింహ, మహేష్ , గణేష్ తదితరులు ఉన్నారు.

మండలంలో జేసీ ఆకస్మిక సందర్శన



నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలాన్ని బుధవారం జాయింట్ కలెక్టర్ వీరారెడ్డి ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయాన్ని, ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని, బసంతాపురం పాఠశాలను, అంగన్వాడీకేంద్రాన్ని ఆయన సందర్శించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డుల పరిస్థితిని పరిశీలించారు. కార్యాలయంలోని అన్ని గదులను ఆయన సందర్శించి అనంతరం గంటపాటు కార్యాలయాల అధికారులు ఉద్యోగులతో సమీక్ష నిర్వహించారు.తగు సూచనలు ఇచ్చారు.కొత్తగా ఉద్యోగంలో చేరిన వారికి సలహాలు ఇచ్చారు.వివరాలను తహసీల్దార్ దామోదర్ ద్వారా అడిగి తెలుసుకున్నారు.సంతృప్తి వ్యక్తం చేశారు.అనంతరం రేణికుంట ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించారు.ా ఆ సమయంలో వ్యవసాయ అధికారిని పద్మజ అందుబాటులో లేకపోవడంతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఇప్పటివరకు 1,30,000 ధాన్యం బస్తాలు రైతుల నుండి కొనుగోలు చేసినట్లు చెప్పారు.ఆ తర్వాత బసంతాపురం ప్రాథమికపాఠశాలను ఆయన ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. నీళ్ల చారు, కూరలో ఎక్కువ కారం ఉండ డాన్ని విద్యార్థుల ద్వారా తెలుసుకొని వంటలు మంచిగా ఉండాలని సూచించారు. పాఠశాల విద్యార్థుల సంఖ్య ఇతర వివరాలను ప్రధానోపాధ్యాయురాలు శైలజ ద్వారా అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. విద్యాబోధన విషయంలో నిర్లక్ష్యం చేయరాదన్నారు. సమీపంలో ఉన్న అంగన్వాడీకేంద్రాన్ని కూడా ఆయన పరిశీలించారు.ఆయన వెంట తహసీల్దార్ దామోదర్, డిప్యూటీ తహసీల్దార్ వెంకటేశ్వరరెడ్డి, ఆర్ఐలు రమేష్, నర్సింహులు తదితరులు ఉన్నారు.

ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్‌ను కలిసిన ఎరుకల సంఘం నాయకులు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



భూదాన్‌పోచంపల్లి మండలంలోని పిలాయిపల్లి గ్రామంలో నిరుపేద ఆదివాసీలకు కుటుంబాన్ని చెందిన వారి గుడిసెను తొలగించి వారిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించాలని కోరుతూ ఎస్సీ, ఎస్టీ చైర్మెన్‌ను రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో కలిశామని రాష్ట్ర ఉపాధ్యక్షులు కుత్తాడి సురేష్ తెలిపారు. బుధవారం హైదరా బాదులో తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం ఆధ్వర్యంలో ఎస్సీ కమిషన్‌ను కలిసి విన్నవించారు. యాదాద్రి భువనగిరి జిల్లా పిలాయిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద ఆదివాసీ ఎరుకల కుటుంబానికి చెందిన కూతాటి ప్రేమలత యాదగిరి పూరి గుడిసెను కూల్చేసిన భూ కబ్జాదారులను వెంటనే అరెస్ట్ చేసి రిమాండ్ చేయాలని కోరుతూ బాధితులకు ఇంద్రమ్మ ఇండ్లుమంజూరు చేయాలని, ప్రభుత్వపరంగా ఆర్థికసాయంతో పాటు ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరగా, వెంటనే ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మెన్ స్పందించి స్థానిక డీజీపీ ఏసీపీకి ఫోన్ చేసి తక్షణమే అరెస్టు చేయాలని కోరారు. వారిని రిమాండ్‌కు పంపడంతో పాటు చర్యలు తీసుకోవాలని, తగిన ఆర్థికసాయం చేయాలని ఆదేశాలు జారీ చేశారని, కలెక్టర్‌కు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని కోరామన్నారు.ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మెన్, సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆదివాసి ఎరుకల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూతాడి రవికుమార్, ఉద్యోగుల సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ సదానందం, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూతాడి సురేష్, కూతాడి యాదగిరి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నల్లగొండ, సూర్యాపేట యాదాద్రిభువనగిరి

గురువారం నవంబర్ 28, 2024 www.navatelangana.com

డాక్టర్ రాజశేఖర్‌కు సన్మానం



నవతెలంగాణ-హుజూర్‌నగర్

సామాన్య రైతు కుటుంబంలో పుట్టి వైద్యరంగంలో అంచెలంచెలుగా ఎదుగుతూ ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కోఆర్డినేటర్ సర్వీసెస్ సూపరిండెంట్‌గా పదవి బాధ్యతలు చేపట్టిన రాజశేఖర్‌గౌడ్‌కు పట్టణంలో కళాబంధు సుబ్బరామిరెడ్డి ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ సుతారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగాసన్మానం చేశారు. ఈ సందర్భంగా సుతారి శ్రీనివాస్ మాట్లాడుతూ డాక్టర్ రాజశేఖర్ పేదలకు బడుగు బలహీన వర్గాలకు వైద్య సేవలను తమ పరిధిలో అందించాలని మరిన్ని పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని అన్నారు.

సర్టిఫికెట్లు అందజేత

నవతెలంగాణ- దేవరకొండ

వేలేజ్ డెవలప్ మెంట్ సోసైటీ వారి ఆధ్వర్యంలో మొదటి, రెండవ బ్యాచ్ విద్యార్థులు శిక్షణ పొందారు. బుధవారం బెస్ట్ సర్వీస్ సొసైటీ నేషనల్ అవార్డు గ్రహీత లావుడి బాషా ఆధ్వర్యంలో మాస్టర్ రవి చేతుల మీదుగా.సర్టిపికెట్లు అందజేశారు.



గౌరెల్లి-భద్రాచలం హైవేకు..

భూ సేకరణ



- పూర్తిస్థాయిలో నష్టపరిహారం చెల్లించాలని రైతుల డిమాండ్
- బహిరంగ మార్కెట్‌లో ఎకరాకు రూ. 1.30కోట్ల నుండి రూ.3 కోట్లు

నవతెలంగాణ-భువనగిరి

భూమి భరోసా, భూమి నమ్మకం, భూమి ఆత్మస్థైర్యం భూమి. భూమి ఒక ఆధారం. భూమి ఉంటే మనిషికి మరింత విలువ పెరుగుతుంది భూమి తీసుకుని రోడ్డను అంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆ అభివృద్ధికి అడ్డు కాదని రైతులు చెప్తున్నారు కానీ తమకు జరిగిన నష్టాన్ని పూర్తిస్థాయిలో అందించాలని కోరుతున్నారు.యాదాద్రి భువనగిరి జిల్లాలోని పోచంపల్లి వలిగొండ మండలాల్లో గౌరెల్లి నుండి భద్రాద్రి కొత్తగూడెంకు వెళ్లే జాతీయ రహదారి మార్గంలో భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం నామమాత్రం వస్తుందని చెప్పడంతో వారి కంటిమీద కొనుక్కులేదు కుటుంబమంతా బిక్కుబిక్కుమంటున్నారు. ఆ భూమి మీదనే కుటుంబ జీవన పరిస్థితిలో వివాహాలు ఆధారపడి ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంపై ఆలోచించి ట్రిబుల్ ఆర్ కింద ప్రత్యేకమైన ప్యాకేజీ ప్రకటిస్తున్నట్లు ప్రకటించాలని కోరారు. రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుంచి భద్రాది కొత్తగూడెం వరకు చేపడుతున్న జాతీయ రహదారి -930 నిర్మాణంలో భాగంగా సుమారు 295. 7 ఎకరాలు కావలసి ఉండగా 251.305 ఎకరాలకు భూ సేకరణకు జాతీయ రహదారుల 3 ఏ నోటిఫికేషన్ 27 జూలై 21 న పబ్లిష్ చేయగా 20 సెప్టెంబర్ 22లో మరో నోటిఫికేషన్ విడుదల చేసింది. 3డి నోటిఫికేషన్ 15 డిసెంబర్ 23, 2 డిసెంబర్ 24న మరొకటి 26 ఫిబ్రవరి 24న మరో నోటిఫికేషన్ విడుదల చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 6 జూలై 2024లో నోటిఫికేషన్ జారీ చేసింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని చౌటుప్పల్ డివిజన్ పరిధిలో గల వలిగొండ, భూదాన్‌పోచంపల్లి మండలాల్లో భూ సేకరణ చేయనున్నారు. ఇందుకోసం భూదాన్‌పోచంపల్లి మండల పరిషత్ కార్యాలయంలో భూ నిర్వాసితులు, రైతులతో సమావేశమై అధికారులు అభిప్రాయాలు అభ్యంతరాలు స్వీకరించారు. జాతీయ రహదారి -930 తో పిలిచే ఈ రహదారి హైదరాబాద్ నుంచి భద్రాది కొత్తగూడెం వరకు అభివృద్ధి చేయనున్నారు. ఇందుకోసం కేంద్రం రూ.675.45 కోట్లు ఇప్పటికే విడుదల చేసింది. పోచంపల్లి, వలిగొండ, మోతూర్, అడ్డగూడూరు మీదుగా సూర్యాపేట జిల్లా తిరుమలగిరి, మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ నుంచి భద్రాది కొత్తగూడెం వరకు జాతీయ రహదారి చేయనున్నారు. ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం వెళ్లడానికి హైదరాబాద్ నుండి నేరుగా సూర్యాపేట మీద కాకుండా భువనగిరి జనగాం తిరుమలగిరి మీదుగా వెళ్తున్నారు ఈ రహదారి వేస్తే ప్రజలకు ఆ ప్రాంతాలకు వెళ్లడానికి సౌకర్యంగా ఉంటుంది. రవాణా సదుపాయాలు మరింత మెరుగుపడతాయి. సూర్యాపేట హైవే మీద రవాణా రద్దీ తగ్గడంతో పాటు ఈ ప్రాంత అభివృద్ధి జరిగే అవకాశం ఉంది.

నూతన రోడ్డుకు ప్రతిపాదన

రంగారెడ్డి జిల్లా గౌరెల్లి నుంచి యాదాద్రి జిల్లాలో సుమారు 42 కిలోమీటర్ల మేర కొత్త రోడ్డును నిర్మించనున్నారు.150 ఫీట్ల వెడల్పుతో నిర్మించే ఈ రోడ్డు యాదాద్రి జిల్లాలో సుమారు 37 కిలోమీటర్ల పొడవు ఉంటుంది. ప్రస్తుతం ఉన్న రోడ్లతో సంబంధం లేకుండా పూర్తిగా నూతన రోడ్డుకు ప్రతిపాదించారు. ఆయా గ్రామాల మీదుగా కొత్త రోడ్డు నిర్మాణంతో మరో జాతీయ రహదారి ప్రజలకు అందుబాటులో రానున్నది. ఆయా గ్రామాలకు వెళ్లకుండా పూర్తిగా బైపాస్ వేయనున్నారు.తాజాగా గౌరెల్లి -భద్రాది కొత్తగూడెం రోడ్డుతో జిల్లాలో రవాణా వసతులు మెరుగుపడనున్నాయి. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా జాతీయ రహదారులు నిర్మిస్తున్నారు. జాతీయ రహదారులతో భూములు ధరలు పెరగడం, కొత్త పరిశ్రమలు రావడం, ప్రయాణ దూరం తగ్గడంతో పాటు మారుమూల గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి కానున్నాయి.

భూమిని సేకరించనున్న గ్రామాలు

హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డు గౌరెల్లి నుంచి భద్రాది కొత్తగూడెం వరకు జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా గౌరెల్లి-వలిగొండ సెక్షన్‌లో 455 ఎకరాలు భూమిని సేకరించనున్నారు. చౌటుప్పల్ డివిజన్ పరిధిలో భూదాన్‌పోచంపల్లి మండలం భీమనపల్లి, కనుముక్కుల, దంతూరు, వంకమామిడి, ధర్మారెడ్డిపల్లి, జగత్‌పల్లి, జూలూరు, పిలాయిపల్లి, పోచంపల్లి, మెహర్‌నగర్, వలిగొండ మండలంలో లోతుకుంట, మల్లెపల్లి, పొద్దుటూరు, రెడ్లరేపాక, సంగెం గ్రామాల్లో రోడ్డు విస్తరణ వెడల్పు కోసం అవసరమైన భూమికోసం నోటిఫికేషన్ వేశారు.మండలంలో చౌటుప్పల్ ఆర్డీఓ, తాసిల్దార్ సమక్షంలో రైతులతో సమావేశం పరిచి అభిప్రాయం అభ్యంతరాలను స్వీకరించారు.

ఎకరాకు రూ.24 లక్షలు ఇస్తే ఎట్ల?


మూసీ పరీవాహ ప్రాంతంలో రైతులకు వ్యవసాయమే జీవనాధారం.తనకున్న భూమిలో పంటలు పండించుకొని జీవిస్తున్నారు.జాతీయ రహదారుల కోసం భూములు ఇవ్వడానికి రైతుల సిద్ధంగా లేరు. ప్రస్తుతం బహిరంగ మారెట్లో ఒక ఎకరానికి రూ. కోటి 20 లక్షల నుండి రూ. మూడు కోట్లు లక్షలు విలువ చేస్తే ప్రభుత్వ అధికారులు రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ఎకరాకు వలిగొండలో రూ.6.50 లక్షలు, పోచంపల్లిలో రూ.24 లక్షలు మాత్రమే ఇస్తామని తెలిపారు. ప్రభుత్వం విలువ ప్రకారం ఇచ్చే పరిహారం తమకు గిట్టుబాటు కాదని రైతులు వాపోతున్నారు.ఎకరానికి ప్రభుత్వం రూ.24 లక్షలు ఇస్తే ఆ డబ్బులతో ఐదు నుండి పది గంటల భూమి రావడం లేదని వాపోతున్నారు.రెండెకరాలు భూమిని ఇస్తే మేం బతికేది ఎట్లా అని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బహిరంగ మారెట్ ప్రకారం రేటును ఇవ్వాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు. లేదంటే భూమిని ఇవ్వమని రైతులు తేల్చి

బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలి
సీపీఐ(ఎం) జిల్లా రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ



గౌరెల్లి- భద్రాచలం నూతన రహదారికి భూసేకరణ లో భాగంగా రైతులకు బహిరంగ మార్కెట్ ధర చెల్లించాలి.గ్రీన్ బెల్ట్‌గా ఉన్న పోచంపల్లిలో వలిగొండ మండలాలలో రైతులు పూర్తిగా వ్యవసాయ ఆధారితంగా పనిచేస్తారు.భూమి కోల్పోవడంతో వారు తీవ్రమైన నష్టానికి గురి కావడమే కాకుండా జీవన పరిస్థితులు తారుమారు అయ్యే అవకాశం ఉంది.ఈ పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని రైతులకు భూమి మరలా కొనుగోలు చేసే విధంగా నష్టపరిహారం చెల్లించాలన్నారు. కనీసం ట్రిబుల్ ఆర్ కింద భూములు కోల్పోతున్న రైతులకు ప్రత్యేక జీవో ద్వారా స్పెషల్ ప్యాకేజీ ప్రకటిస్తున్నారు. అదే తరహాలో మా భూముల కూడా స్పెషల్ ప్యాకేజీ ప్రకటించి ప్రస్తుతం మార్కెట్ ధర రైతులకు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.

రైతులకు అన్యాయం చేయొద్దు
రైతుసంఘం జిల్లా ఉపాధ్యక్షులుకోట రామచంద్రారెడ్డి



తరతరాలుగా భూమిని నమ్ముకుని బతుకుతున్న రైతులకు అన్యాయం చేయవద్దన్నారు. అభివృద్ధి పేరుట వారిని ఆర్థికంగా నష్టపర్చవద్దు. పోచంపల్లి మండలంలో ఎకరం భూమి రూ.90 లక్షల నుండి రూ.2 కోట్ల వరకు వెళ్తుందని ప్రభుత్వం ఇస్తానన్న నష్టపరిహారం ఏమాత్రం సరిపోదు.. అభివృద్ధికి మేము అడ్డు కాదు. రైతులకు అన్యాయం చేస్తే పోరాటం చేస్తాం.మార్కెట్ ధర చెల్లించాలన్ని కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేస్తాం.

భూమికి భూమి ఇవ్వాలి
వలిగొండ భూనిర్వాసితులు- మల్లేపల్లి రవీందర్



భూ సేకరణ చట్టం 2013 ప్రకారం రైతులు కోల్పోతున్న భూమికి భూమి ఇవ్వాలి.మార్కెట్ ధర ప్రకారం మూడింతలు చెల్లించాలన్నారు. వలిగొండ తహసీల్దార్ బెదిరింపులకు పాల్పడుతున్నారు.అభివృద్ధికి మేము అడ్డు కాదని కానీ అభివృద్ధి పేరిట రైతులను వీధుల పాలు చేయొద్దు.



సీపీఐ(ఎం) జిల్లా మహాసభను జయప్రదం చేయండి

- పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి


నవతెలంగాణ-చివ్వెంల

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని గాంధీ పార్క్‌లో ఈ నెల 29న జరిగే సీపీఐ(ఎం) బహిరంగ సభను జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట గోపి పిలుపునిచ్చారు. సూర్యాపేట మున్సిపాలిటీ పరిధిలోని కుడకుడలో బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతూ ఇంటింటి ప్రచార కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ మహాసభలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. బహిరంగ సభకు ముఖ్య అతిథులుగా సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం, సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మి హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) టూ టౌన్ కార్యదర్శి పిండిగ నాగమణి, కమిటీ సభ్యులు ఉయ్యాల నగేష్, బోల వెంకటరెడ్డి, కంచుగట్ల శ్రీనివాస్, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలను సందర్శించిన జిల్లా విద్యాశాఖ అధికారి

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలని బుధవారం జిల్లా విద్యా శాఖాధికారి కె అశోక్ సందర్శించారు. పదవ తరగతి విద్యార్థులు, ఉపాధ్యా యులు తప్పకుండా అదనపు తరగతులకు హాజరు కావాలని తెలిపారు. క్రీడావిభాగంలో అన్ని రిజిస్టర్స్, రికార్డులను పరిశీలించి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ పి మల్లేశ్‌ను అభినందించారు. అనంతరం పాఠశాల ప్రాంగణంలో కదంబం మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు వి శ్రీదేవి ఉపాధ్యాయులు మధుకర్, విమల, ప్రసన్న, రమేష్, శ్రీరాములు, స్వర్ణలత, నాగన్న, వీరన్న అంజలి, ప్రశాంతి, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్, జిల్లా పిఈటిల సంఘం అధ్యక్షులు పి మల్లేశ్ పాల్గొన్నారు.



డాటా ఎంట్రీ త్వరితగతిన పూర్తి చేయాలి

నవ తెలంగాణ- కట్టంగూర్

సమగ్ర కుల గణన సర్వే వివరాలను త్వరితగతిన ఆన్ లైన్ లో నమోదు చేయాలని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు.బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో, తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహిస్తున్న ఆన్లైన్ నమోదు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 30వ తేదీలోపు సర్వే వివరాలు అన్నింటిని నమోదు చేయాలని అధికారుల ను ఆదేశించారు. ఎలాంటి తప్పులకు తావు లేకుండా నమోదును పూర్తి చేయాలన్నారు.ఆయన వెంట తహసీల్దార్ జి.ప్రసాద్, ఎంపీడీవో జ్ఞాన ప్రకాష్ రావు ఉన్నారు.



జాతీయ స్థాయిలో బీసీ కులగణన చేపట్టాలి - లింగంగౌడ్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

జాతీయ స్థాయిలో కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేపట్టాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. బుధవారం పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద డిసెంబర్ 5,6 తేదీల్లో బీసీ సమస్యల పరిష్కారానికై చలో ఢిల్లీ కార్యక్రమం నిర్వహిస్తున్నందున విజయవంతం చేయాలని కోరుతూ పోస్టర్‌ను ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. పేరుకే 50శాతంపైగా ఉన్న బీసీల జనాబా ఉందని కాని ప్రాతినిధ్యంలో మాత్రం 15శాతం కూడా దాటడం లేదన్నారు. అసెంబ్లీ, పార్లమెంట్ సీట్లన్ని అగ్రకులాలకే ఇస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వం జనవరిలో చేపట్టే జాతి జనగణనలో బీసీ కులగణన చేయాలని అంతేకాకుండా బీసీల జనాబా దామాషా ప్రకారం విద్యా, ఉద్యోగ రంగాల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు పెంచాలని అన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గుండెబోయిన నాగేశ్వర్‌రావుయాదవ్, సందెనబోయిన జయమ్మ తిరందాసు విష్ణు, చేగొండి మురళి, ఊరిబండి శ్రీనివాస్, సావిత్రి, దాసరాజు జయరాజు, శరత్, శ్రీధర్, తిరుపతయ్య, సురేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



నిరుపేదలకు ఆసరా సీఎం రిలీఫ్ ఫండ్

- తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

నిరుపేదలకు ఆసరగా సీఎం రిలీఫ్ ఫండ్ నిలుస్తుందని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మెన్ తుమ్మల పల్లి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాయి పాలెం గ్రామానికి చెందిన మూడవత్ రామారావు ఇటీవల అనారోగ్యానికి గురి కావడం తో ఆయనకు ప్రభుత్వం నుంచి మంజూరైన సిఎంఆర్ఎఫ్ 60వేల చెక్కును ఆయన అందజేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్,యూత్ మండల అధ్యక్షులు అనుముల అంజి, మండల కాంగ్రెస్ నాయకులు శౌరి నాయక్, భీలు నాయక్, నాగేందర్ నాయక్, బిచ్యాలు నాయక్, రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



బాధితునికి ఆర్థిక సాయం అందజేత



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

కొండమల్లేపల్లి మండల పరిధిలోని ధోనియాల గ్రామానికి చెందిన ఎలిమినేటి సాయి షుగర్ వ్యాధితో బాధపడుతూ కాలుకు ఇన్ఫెక్షన్ వచ్చి రైతులు కాలును తొలగించడంతో వారి ఆర్థిక పరిస్థితి బాగు లేనందున కొండమల్లేపల్లి ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఏరుకొండ రాము తోటి మిత్రుల సహాయంతో కలిసి 26 వేల రూపాయల నగదును అందజేయగా, గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు విప్పలపల్లి జితేందర్ యాదవ్ 7,500 రూపాయల నగదును బుధవారం బాధితుడి నివాసం నందు సాయికి అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. నగదు అందజేసిన వారిలో వసుకుల బక్కులయ్య, జబ్బు అంజయ్య, నరసింహ, శ్రీహరి, గోపాల చారి, భానుచందర్, సతీష్, దండు రవి, సురేష్ ,సేవ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మాలల సింహగర్జన పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో డిసెంబర్ 1న చేపట్టేహలో మాల ఛలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని మాలమహానాడు రాష్ట్ర కార్యదర్శి బైరం నర్సయ్య అన్నారు. బుధవారం దామరచర్ల మండల కేంద్రంలో ఆయన గోడపత్రికను ఆవిష్కరించి మాట్లాడారు. హలో మాల ఛలో హైద్రాబాద్ మాలల సింహగర్జన సభకు మాలలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. కార్యక్రమంలో తాళ్లపల్లి విజయ్, బైరం గురవయ్య, పల్లా సుదర్శన్, శ్యామ్‌సుందర్, బైరం సైదులు, రోశయ్య, సతీష్, కర్ణసాగర్, వంశీ, పల్లా వినయ్, అంజి, నవీన్, రాములు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు లిటిల్ ఫ్లవర్ విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ -మిర్యాలగూడరూరల్

ఈనెల 24న నల్లగొండలోని మేకల అభినవ్ స్టేడియంలో జరిగిన జిల్లా స్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీలోగల లిటిల్ ఫ్లవర్ స్కూల్ విద్యార్థి పెనుగొండ ఏసన్న షాట్‌పపుట్‌లో జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కెకె.జయరాజన్ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 1న మంచిర్యాలలో జరిగే రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఏసన్న పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. తమ పాఠశాలలో విద్యతోపాటు ఆరోగ్యాన్ని ఇచ్చే క్రీడలను ప్రోత్సహిస్తూ, క్రీడారంగాల్లో విద్యార్థులు రాణించేలా శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థిని ఆయన అభినందించారు. కార్యక్రమంలో పీఈటీలు నీలం రమేష్, శివశంకర్, హెచ్ఎం సుజయ్‌కుమార్‌లు పాల్గొన్నారు.



రజక వృత్తిదారుల సంఘం జిల్లా నూతన కమిటీ ఎన్నిక

- జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులుగా బాతరాజు దశరథ, వడ్డెబోయిన వెంకటేశ్

నవతెలంగాణ-భువనగిరి



యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో హైదరాబాద్ చౌరస్తాలోని పెన్షనర్ భవనంలో నిన్న జరిగిన జిల్లా సదస్సులో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా నూతన కమిటీని అసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య ప్రకటించారు. ఈ సందర్భంగా పైళ్ల ఆశయ్య మాట్లాడుతూ సమాజంలోని అత్యంత ముఖ్యమైన సేవా వృత్తుల్లో రచకరుతో ఒకటనే ప్రాచిన కాలం నుండి ఈ వృత్తికి ఎనలేని ప్రాధనంత ఉన్నదని గ్రామీణ ముఖ్య వృత్తులలో రజక వృత్తి ఒకటనే రజక వృత్తి వాషింగ్, ఐరన్ లాంటి పనులలో ఆధునాతన సంతరించుకుంటున్నాయని ఈ వృత్తిలోకి అనేక కార్పొరేట్ కంపెనీలు ప్రవేశించి వేలకోట్ల రూపాయలు అర్జిస్తున్నాయన్నారు. కానీ తరతరాలుగా వృత్తిని నమ్ముకుని జీవిస్తున్న వారు మాత్రం పేదరికంలోనే మగుతున్నారు విద్య ,పేదరికం,వెనుకబాటుతనం కారణంగా వృత్తిలో వచ్చే మార్పులు అందిపుచ్చుకోలేకపోతున్నారని తద్వారా రజక వృత్తిదారులు మరింత దారిద్రంలోకి నెట్టబడుతున్నారన్నారు .రజక వృత్తిదారులకు జీవన్ నెంబర్ 02 ప్రకారం 250 యూనిట్ల ఉచిత విద్యుత్ పతకం ఇస్త్రీ చేసే వృత్తిదారులు ప్రయోజనం పొందుతున్నారు .ఆర్థికంగా కొంత వెసులుబాటు కల్పించబడ్డది కానీ ఈ పథకానికి సంబంధించినటువంటి విద్యుత్ బకాయిలు ప్రభుత్వం ప్రతినెలా చెల్లించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కమిటీ డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా నూతన కమిటీని ఎన్నుకున్నారు.ఆఫీస్ బేరర్స్‌గా 12 మందిని జిల్లా కమిటీ సభ్యులు 32 మందిని ఎన్నుకున్నారు.జిల్లా అధ్యక్షులుగా భాతరాజు దశరథ, ప్రధాన కార్యదర్శిగా వడ్డెబోయిన వెంకటేష్, జిల్లా ఉపాధ్యక్షులుగా వడ్డెమాను బాలరాజు, అవనిగంటి స్వామి ,రాచకొండ రమేష్ ,జిల్లా సహాయ కార్యదర్శిలుగా వడ్డెమాను రవి ,బొడ్డుపల్లి సతీష్, గుండాలభాస్కర్, కోశాధికారిగా ముదిగొండ కృష్ణ, సలహాదారులుగా బొడ్డుపల్లి మైసయ్య, ఎలిమినేటి నగేష్ ,భాతరాజు యాదయ్య, జిల్లా కమిటీ సభ్యులుగా పొన్న ఉప్పలయ్య, మెతుకు అంజయ్య, ఎలిమినేట్ మురళీకృష్ణ, ఐతరాజు రాములు ,వడ్లకొండ రమేష్ ఎన్నుకున్నారు.

గురుకుల ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలి

నవతెలంగాణ-కేతెపల్లి



కేజీబీవీ పాఠశాల ఉద్యోగులకు గురుకుల పాఠశాల ఉద్యోగులతో సమానంగా వేతనాలు చెల్లించాలని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఈతపల్లి మండల ప్రధాన కార్యదర్శి పుణ్యమూర్తి జయసాగర్ డిమాండ్ చేశారు.కేజీబీవీ,యుఆర్ఎస్,సమగ్ర శిక్ష ఉద్యోగులు,ఉపాధ్యాయుల బేసిక్ పే సాధన కోసం తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నిర్వహిస్తున్న దశల వారి పోరాటంలో భాగంగా బుధవారం చెరుకుపల్లి లోని కేజీబీవీ పాఠశాలలో బోధన ,బోధనేతర సిబ్బంది భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి పుణ్యమూర్తి జయ సాగర్ మాట్లాడుతూ కేజీబీవీ ఉద్యోగులకు రెగ్యులర్ ఉద్యోగులతో సమానమైన పనికి సమాన వేతనం చెల్లించాలని,వివక్ష లేకుండా అందరూ ఉద్యోగినిల మాదిరిగానే వీరికి సెలవులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో, చెనగాని శ్రీనివాసులు,కేజీబివి పాఠశాల సిబ్బంది సరిత,స్రవంతి, ఉమాదేవి,జోసెఫిన్ ,అంజలి,సుస్మిత,శ్రీదేవి పాల్గొన్నారు.

సంఘమిత్ర సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-నాగర్జునసాగర్

నందికొండ మున్సిపాలిటీ నాగార్జునసాగర్ సంఘమిత్ర సర్వసభ్య సమావేశాన్ని బుధవారం నాడు నిర్వహించారు. నల్గొండ జిల్లా సహకార శాఖ జిల్లా అధికారి పత్య నాయక్ ,ప్రత్యేక అధికారి మురళీ చారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ సమావేశంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు పరిధిలోని మూడు కాలనీల నుండి ఒక్కొక్క కాలనీకి ఎనిమిది మంది సభ్యులతో వర్కింగ్ కమిటీని ఏర్పాటు చేసి ఈ కమిటీ ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు కన్జ్యూమర్స్ కో-ఆపరేటివ్ స్టోర్స్ సంఘమిత్ర ఎన్నికలు నిర్వహించడానికి గాను సంఘమిత్ర సభ్యుల ఓటరు జాబితాను ఏర్పాటు చేయాలని తీర్మానం చేశారు. ఈ సమావేశంలో సభ్యులు వినోద్, హిరేకార్ రమేష్ జి ,శంకర్ ,ఆదాసు విక్రం, ,తుమ్మలపల్లి కోటిరెడ్డి ,సంజీవయ్య జనార్దన్ ,జంగయ్య, సమతా ప్రసాద్ ,బసివి రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





సీపీఐ(ఎం) పోరాటాలను ఆదరించండి

నవతెలంగాణ-భువనగిరి

సీపీఐ(ఎం) నిర్వహిస్తున్న ప్రజా పోరాటాలను ఆదరించి, ఆర్థికంగా సహకరించాలని ఆ పార్టీ పట్టణ కార్యదర్శి మాయకృష్ణ విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక సుందరయ్య భవన్‌లో సీపీఐ(ఎం) మూడవ జిల్లా మహాసభలు డిసెంబర్ 15, 16, 17వ తేదీల్లో నిర్వహిస్తున్నట్టు, వాటిని విజయవంతం కోసం కరపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాలకుల అధికారం నిర్లక్ష్యంతో భువనగిరి పట్టణం అత్యంత వెనుక బడిందన్నారు.హైదరాబాదుకు సమీపంలో ఉన్న భువనగిరి పట్టణం జిల్లా కేంద్రంగా ఏర్పడినప్పటికీ అభివృద్ధి దోచుకోవడం లేదన్నారు.సరైన బస్సులు భువనగిరి బస్టాండ్‌లో నిలుపకపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడుతున్నారన్నారు.35 వార్డులలో అండర్‌పాస్ డ్రయినేజీ నిర్వహించాలన్నారు.వ్యవసాయ మార్కెట్ రైతుబజార్లను అభివృద్ధి చేయాలన్నారు.భువనగిరి ఖిల్లాను పర్యాటక కేంద్రంగా రాష్ట్ర దేశంతో పాటు విదేశాలను ఆకర్షించే విధంగా మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేయాలన్నారు. ప్రజలపై కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు అనేక భారాలు వేస్తూ నిత్యావసర వస్తువులలో అడ్డూఅదుపూ లేకుండా పెంచుతూ పేద ప్రజలపై భారాలు వేస్తూ నడ్డి విరుస్తున్నాయని విమర్శించారు.ఈ కార్యక్రమంలో బందెల ఎల్లయ్య, వనంరాజు, కల్లూరి నాగమణి, చింతలశివ, బర్లవెంకటేష్, పర్వత్ బాలకృష్ణ, రాంబాబు పాల్గొన్నారు.



విద్యార్థులలో సృజనాత్మక వికాసాన్ని పెంపొందించేలా విద్యనందించాలి

నవతెలంగాణ-మోత్కూర్

ఉపాధ్యాయులు పాఠశాల స్థాయి నుండి విద్యార్థుల్లో శాస్త్రీయదృక్పథాన్ని పెంపొందించాలని ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు.బుధవారం మున్సిపల్‌కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జనవిజ్ఞానవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే చెకుముకి జిల్లా స్థాయి ప్రతిభాపోటీలను ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థుల్లో సృజనాత్మక వికాసాన్ని పెంపొందించేలా విద్యానందించాలన్నారు. కార్యక్ర మంలో ముందుగా వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు పరీక్ష పేపర్లను అందించారు.అనంతరం ప్రతిభ కనబరిచిన పాఠశాల విద్యార్థులకు ప్రశంసాపత్రాలు అందించారు.ఈ కార్యక్రమంలో జన విజ్ఞానవేదిక జిల్లా అధ్యక్షుడు సూరోజు భాస్కరాచారి, టీఎస్‌యూటీఎఫ్ సీనియర్ నాయకులు సుబ్రహ్మణ్యశర్మ, సైన్స్ ఉపాధ్యాయులు వెంకటాచారి, ఆనంద్‌కుమార్, నర్సింహులు, సరోజ, మధుకర్, చాంద్‌పాషా,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

క్రిస్మస్ సందర్భంగా సేవారంగం వారికి సత్కారం కోసం దరఖాస్తు ఆహ్వానం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకలు -2024 కార్యక్రమాలలో భాగంగా ఎంపిక చేయబడిన అర్హులైన క్రైస్తవ అభ్యర్థులను , సంస్థలను గౌరవించి, సత్కరించుటకు అర్హులైన క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా మైనార్టీ వెల్ఫేర్ అధికారి యాదయ్య తెలిపారు. సామజిక, సేవా రంగం, విశిష్టమైన వైద్య సేవలు, విద్యా బోధన, సాహిత్యం , కళలు మరియు క్రీడా రంగాలలో (10) సంవత్సరాల పై బడి విశేషమైన సేవలు అందించిన క్రైస్తవులు, వైద్య విద్య సామజిక సేవారంగాలలో (30) సంవత్సరాల పైబడి సేవ చేస్తున్న క్రైస్తవ సంస్థలు గౌరవ సత్కారం సం. 2024 అందుకోనుటకు అర్హులన్నారు.దరఖాస్తు చేయగోరు అభ్యర్థులు/సంస్థలు తమ నామినేషన్లను నిర్ణీత నమూనాలో నింపి, జిల్లా మైనార్టీ కార్యాలయంలో అందజేయాలని కోరారు. నామినేషన్ ఫారములు www.tscmfc.in అంతర్జాలంలో గానీ, జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కార్యాలయం, యాదాద్రి భువనగిరి నుండి పొందవచ్చన్నారు. ఇతర వివరాలకు కొరకు 9505640004 నెంబరుకు ఫోన్ చేయవచ్చన్నారు.

ఎస్సీ వర్గీకరణపై సుప్రీంకోర్టు తీర్పును అమలుచేయాలి

నవతెలంగాణ-యాదగిరిగుట్ట



తెలంగాణలో ఎస్సీ వర్గీకరణను సీఎం రేవంత్‌రెడ్డి తక్షణమే అమలు చేయాలని, లేకుంటే భారీ మూల్యం చెల్లించక తప్పదని మహాజన సోషలిస్ట్ పార్టీ ఉమ్మడి నల్లగొండ జిల్లా కో-ఆర్డినేటర్‌కందుకూరి సోమన్న మాదిగ, ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్గొండ జిల్లా కో-ఆర్డినేటర్ బోడ సునీల్ మాదిగ హెచ్చరించారు.గుట్టలో వారు విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మాదిగల్లో అసంతృప్తి పెరుగుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణ సాధనకై డిసెంబర్ 21న హైదరాబాదులో జరిగే మాదిగల ధర్మ యుద్ధ మహాసభను విజయవంతం చేయాలన్నారు.ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చేసుకునే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు అధికారం ఉన్నదని ఆగస్టు 1 తేదీన అత్యున్నత న్యాయస్థానం రాజ్యాంగ ధర్మాసనం సుప్రీంకోర్టు ఆరుగురు జడ్జిల ఇచ్చిన తీర్మానం తర్వాత కూడా తెలంగాణలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయకుండా రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం చేస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు ద్రోహం తలపెడుతుందన్నారు.ఈ సమావేశంలో మహాజన సోషలిస్ట్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లచంద్ర స్వామి మాదిగ,యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ, జాతీయ నాయకులు ఆలేరు నియోజకవర్గ ఇన్‌చార్జి మంద శంకర్ మాదిగ,మండల ఇన్‌చార్జి బూడిదజానీ మాదిగ,జిల్లా అధ్యక్షులు కొల్లూరి హరీష్‌మాదిగ,సుంచు ప్రేమ్ మాదిగ,ఆకారపు లక్ష్మీనారాయణ మాదిగ,వద్దిగళ్ల రాజు మాదిగ,బొల్లారం నాగరాజుమాదిగ,బుగ్గ కనుకరాజు మాదిగ,బుగ్గ రమేష్ మాదిగ,బుగ్గ అంబేద్కర్ మాదిగ,కానుకుంట్ల నవీన్‌మాదిగ, బూడిద భాను మాదిగ,ఒగ్గు శివ మాదిగ,పాపట్ల క్రాంతి మాదిగ,బూడిద నవీన్ మాదిగ,బూడిదకుమార్ మాదిగ,బూడిద శ్రీకాంత్‌మాదిగ,బూడిద వేణు మాదిగ,బూడిద నవీన్ మాదిగ,బూడిద వంశీమాదిగ,ఇటుకల గణేష్ మాదిగ,బూడిద మల్లేష్ మాదిగ,వద్దిగళ్ల శ్రీకాంత్‌మాదిగ, చింతకింది సాయికిరణ్,వద్దిగళ్లరాజు మాదిగ,వద్దిగళ్ల శ్రీకర్‌మాదిగ తదితరులు పాల్గొన్నారు.

కేదారి నర్సమ్మ దంపతులకు సత్కారం

నవతెలంగాణ-రాజపేట

శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో నిర్వహించిన సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత పూజల సందర్భంగా రాజపేట స్వాతి చికెన్ సెంటర్ కేదారి నరసమ్మ దంపతులు భక్తులకు పూజలో పాల్గొన్న దంపతులకు అన్న దాన ప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా కేదారి నర్సమ్మ దంపతులకు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వేద ఆశీర్వచనం చేసి శ్రీ స్వామివారి దుషాలువతో, పూలమాలతో సత్కరించారు. ఆలయ ట్రస్ట్ సభ్యులు కేదారి దంపతులను సత్కరించి కృతజ్ఞతలు చెప్పారు. పుల్లూరు శ్రీనివాసులు, నాళ్ళ శేఖర్, మా శెట్టి శ్రీనివాసులు, ఇమ్మడి శ్రీనివాసులు, బెజుగం శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, గంగిశెట్టి శివశంకర్, పెంట సత్యనారాయణ, భరత్, బిజ్జాల నర్సింలు దంపతులు పూజల్లో పాల్గొన్నారు.

రాష్ట్రంలో 6 గ్యారంటీల పథకాలు వైఫల్యం

నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫలమైందని మున్సిపల్ వైస్‌చైర్మెన్ మాయ దశరథ పేర్కొన్నారు. బుధవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన అసెంబ్లీ స్థాయి ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ వైఫల్యాన్ని ప్రజల వద్దకు తీసుకుపోవడానికి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు డిసెంబర్ 1 నుండి 3 వరకు భువనగిరి అసెంబ్లీ పరిధి లోని మండలకేంద్రాల్లో బైక్‌ర్యాలీలు, డిసెంబర్ 4వ రోజున సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్ర మంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, ఏలచంద్రశేఖర్,నాయకులు సురకంటి జంగారెడ్డి, కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, సీనియర్ నాయకులు నార్ల నర్సింగ్‌రావు, జిల్లా నాయకులు పట్నం శ్రీను, శ్యామ్ సుందర్‌రెడ్డి, వైజయంతి,యాదిరెడ్డి, భువనగిరి పట్టణ అధ్యక్షుడు రత్నపురం బలరాం పాల్గొన్నారు.

రేపు డయాలసిస్‌కేంద్రాన్ని ప్రారంభించనున్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 29న మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఎమ్మెల్యే వేముల వీరేశం డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించనున్నారని కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామన్నపేట మండల పరిసర గ్రామాల కిడ్నీ బాధితుల సౌకర్యార్థం డయాలసిస్ కేంద్రాన్ని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఏర్పాటు చేయడానికి పట్టుదలతో కృషి చేశారని తెలిపారు. డయాలసిస్ కేంద్రాన్ని ప్రారంభించడంతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బాధ్యత కుటుంబసభ్యులకు అందించనున్నారని తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరోద్దీన్, నాయకులు తదితరులు ఉన్నారు.

నేడు శ్రీవెంకటేశ్వర స్వామి కల్యాణం

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండలంలోని సుంకిశాలకు చెందిన ప్రవాస భారతీయులు పైళ్ల మల్లారెడ్డి సాధన సౌజన్యంతో నిర్మించిన శ్రీ పద్మావతి అలివేలు మంగ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామీ 27 వ వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా నేడు 12 గంటలకు స్వామివారి తిరుకల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని బుధవారం ఆలయ కమిటీ పేర్కొంది.పూజా కార్యక్రమాలు వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వేద పండితులు, భక్తులు పాల్గొన్నారు.

ఫుట్‌బాల్ అండర్ 14 బాలుర, బాలికల జట్ల ఎంపికలు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

68 వ పాఠశాల క్రీడల్లో భాగంగా ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి ఫుట్‌బాల్ అండర్ -14 బాల బాలికల జట్ల ఎంపికలు, ఆలేరు మండల కేంద్రంలో తేదీ 29 శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి బి.బాలకృష్ణ మండలకేంద్రంలో బుధవారం విలేకర్లకు తెలిపారు.ఫుట్‌బాల్ ఎంపికలో పాల్గొనే బాలబాలికలు అండర్ 14 విభాగంలో 1-1-2011తేదీ తర్వాత జన్మించిన బాల బాలికలు అర్హులని, బోనఫైడ్ ఆధార్ కార్డ్ తీసుకొని ఈ ఎంపిక పోటీలో పాల్గొనాలని పేర్కొన్నారు.మరిన్ని వివరాలకు క్రీడల కార్యనిర్వహణ కార్యదర్శి జి.మధుసదన్ ఫోన్ నెంబర్ 9000989671ను సంప్రదించాలని కోరారు.

సంగిశెట్టి నర్సయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ హై స్కూల్‌గా మార్పు

నవతెలంగాణ-రాజాపేట



రాజాపేట మండలం రఘునాథపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సంగిశెట్టి నరసయ్య మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలగా మారుస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. బుధవారం మండల కాంగ్రెస్ యువజన విభాగం సీనియర్ నాయకులు బల్ల యాదేశ్, కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగే పెంటయ్య గౌడ్ వివరాలు చెప్పారు. ఈ సంవత్సరం లేదా వచ్చే సంవత్సరం నుండి పాఠశాల తరపున ఇచ్చే ప్రతి ధ్రువీకరణ పత్రం తోపాటు తీసి మెమోలు కూడా ఎస్ఎస్ఎన్ఎమ్ జెడ్పీహెచ్ఎస్ రఘునాథపురం పేరుతో విడుదల చేయనున్నట్లు తెలిపారు. గతంలో రఘునాథపురం గ్రామంలో ఎస్ఎస్సీ వరకు విద్యా బోధన ఉండాలనే ఉద్దేశంతో సంగిశెట్టి నరసయ్య తనకున్న రెండెకరాలకు పైగా విలువైన స్థలాన్ని ఉన్నత పాఠశాలకు అందజేస్తూ పాఠశాలను కూడా నిర్మించి తన ఔన్నత్యాన్ని, దాతృత్వాన్ని, విద్యపై ఉన్న అమితమైన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా పెంటయ్యగౌడ్, బల్లయాదేశ్‌లతోపాటు గ్రామపెద్దలు, నాయకులు, యువకులు, మహిళలు ప్రజలు మరోసారి సంగిశెట్టి నరసయ్యకు కృతజ్ఞతలు చెప్పారు.

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-రామన్నపేట



మండలంలోని జనంపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త మేడబోయిన రమేష్ యాదవ్ అనారోగ్యానికి గురవడంతో బుధవారం కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ రమేష్ ఇంటికి వెళ్లి పరామర్శించడంతో పాటు రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు చలమల లింగారెడ్డి, కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రేఖ సైదులు, జనంపల్లి మాజీ సర్పంచ్ సంగిశెట్టి సుదర్శన్, వంగల గోపాల్, రేఖ వెంకన్న, వంగల మారయ్య, బట్టు నరసింహ, మేడబోయిన వెంకటేశ్వరరావు,మేడబోయిన భిక్షం తదితరులు పాల్గొన్నారు.